ఈనాటి

# తెలుగోడు

PRGI-NO-APTEL/25/A2739

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 35 | సోమవారం 3 నవంబర్ 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati



సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +




మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715




# నింగిలోకి బాహుబలి రాకెట్

'ఎల్‌వీఎం3-ఎం5' రాకెట్‌ను సక్సెస్‌ఫుల్‌గా నింగిలోకి .... నిప్పులు చిమ్ముకుంటూ దూసుకెళ్లె బాహుబలి రాకెట్



- నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లిన బాహుబలి రాకెట్...
- ఎల్‌వీ ఎం -3, ఎం 5 రాకెట్ నింగిలోకి..
- సమాచార వ్యవస్థను మెరుగు పరచడం, వాతావరణ స్థితిగతులను గుర్తించడం ఈ రాకెట్ ప్రత్యేకం..
- కడలిలలో యుద్ధనౌకలు, జలాంతర్గాములు, భూనియంత్రణలో కమ్యూనికేషన్లు సులువు...
- ఇస్రో ఛైర్మెన్ వి.నారాయణ...



**నెల్లూరు (శ్రీహరికోట), నవంబర్ 2 :**

బహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయింది. ఇస్రో శాస్త్రవేత్తలు శ్రీహరి కోట నుంచి 'ఎల్‌వీఎం3-ఎం5' రాకెట్‌ను సక్సెస్‌ఫుల్‌గా నింగిలోకి ప్రయోగించారు. ఆదివారం సాయంత్రం 5.26 నిమిషాలకు రాకెట్ నింగిలోకి నిప్పులు చిమ్ముకుంటూ ఎగిరింది. ఈ 'ఎల్‌వీఎం3-ఎం5'రాకెట్ సిఎంయస్ - 3 ఉపగ్రహాన్ని నింగిలోకి మోసుకెళ్లింది. 16 నిమిషాల 09 సెకన్లలోనే 'సీఎంఎస్-3 ఉపగ్రహం కక్ష్యలోకి ప్రవేశించింది. కాగా, ఇస్రో ప్రవేశపెట్టిన ఉపగ్రహాల్లో సిఎం ఎస్ -3 అతిపెద్దది కావటం విశేషం.ఈ ఉపగ్రహం బరువు 4,410 కిలోలు. సిఎం ఎస్ -3 ఉపగ్రహం భారత్‌కు సమాచార సేవలు అందించనుంది. ఈ ఉపగ్రహం ద్వారా సమాచార వ్యవస్థ మెరుగుపడడంతోపాటు సముద్ర వాతావరణ పరిస్థితులను తెలుసుకునే అవకాశం కలుగుతుంది. ఇక, కౌంట్ డౌన్ ప్రారంభానికి ముందు ఇస్రో ఛైర్మన్ వీ నారాయణ, షార్ డైరెక్టర్ పద్మ కుమార్‌లు రాకెట్ నమూనాలకు తిరుమల శ్రీవారి ఆలయంలో.. శ్రీకాళహస్తిలోని స్వామి వారి సన్నిధిలో.. సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

(మిగతా 2లో)

# బాధ్యతలేని ప్రభుత్వం

- కూటమి అధికారంలోకి వచ్చాక తొక్కిసలాట మూడవసారి
- ముందురోజే సమాచారం ఇచ్చినా పట్టించుకోని ప్రభుత్వం
- కాశీబుగ్గ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరగాలి..
- పరిహారం రూ 25 లక్షలు బాధితులకు ఇవ్వాలి..
- బొత్స సత్యనారాయణ, సీదిరి అప్పన్న...



**తాడేపల్లి, నవంబర్ 2 :**

కాశీబుగ్గలో తొక్కిసలాట దురదృష్టకరమని.. మా పార్టీ తరపున బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని.. మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. కాశీబుగ్గ ప్రమాద బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం వచ్చాక 17 నెలల్లో తొక్కిసలాట జరగడం ఇది మూడోసారి.. ప్రతీ శనివారం కాశీబుగ్గ ఆలయానికి వేలాదిగా భక్తులు వస్తారు. అంచనా వేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది" అని బొత్స నిలదీశారు."చంద్రబాబు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఘటనకు

( మిగతా 2లో )

# చేపలు పట్టిన రాహుల్ గాంధి

**బీహార్ ఎన్నికల ప్రచారంలో జాలర్లతో కలిసి నదిలోకి దూకి చేపలు పట్టిన రాహుల్.. తమ ప్రభుత్వం వస్తే మత్స్యకారులకు బీమా సౌకర్యం..**



**బీహార్, నవంబర్ 2 :**

రాహుల్ గాంధీ ఆదివారం తూర్పు బిహార్‌లోని బెగుసరాయ్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో కలిసి చెరువులో దిగి చేపలు పట్టారు. వారి కష్టాలను తెలుసుకుని, తమ ప్రభుత్వం వచ్చాక వారికి ఆర్థిక సాయం, బీమా సౌకర్యం కల్పిస్తామని హామీలిచ్చారు. ఈ ఘటనతో భద్రతా సిబ్బంది ఉలిక్కిపడినా, రాహుల్ మాత్రం మత్స్యకారుల సమస్యలపై దృష్టి సారించారు.

(మిగతా 2లో)

# సోము వీర్రాజుకు అవకాశం

- శాసన మండలిలో బిజెపి ఫ్లోర్ లీడర్‌గా అవకాశం
- అనూహ్యంగా తెరపైకి వచ్చిన సోము వీర్రాజు పేరు..
- సీనియర్ కావడంతో అవకాశం ఇచ్చిన బిజెపి



**అమరావతి, నవంబర్ 2 :**

ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా ఎమ్మెల్సీ సోము వీర్రాజును ఆ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. ఈ మేరకు ఆ పార్టీ అధిష్టానం ఆదివారం ప్రకటించింది. ఈ ఏడాది మార్చిలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటులో భాగంగా బీజేపీకి ఒక సీటును కూటమి ప్రభుత్వం కేటాయించింది. అయితే ఈ పదవికి బీజేపీ సీనియర్ నేత పీవీఎన్ మాధవ్‌ను ఎంపిక చేస్తారంటూ ఒక ప్రచారం అయితే తొలుత ఊపందుకుంది. కానీ చివరి నిమిషంలో సోము వీర్రాజు పేరు అనూహ్యంగా తెరపైకి వచ్చింది. దీంతో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా సోము వీర్రాజు ఎన్నికయ్యారు. ఇక శాసన మండలిలో వైసీపీ,

( మిగతా 2లో )

# చేతివృత్తిదారులకు భరోసా

- నేటి నుంచి 34 బీసీ కార్పొరేషన్ల ఛైర్మెన్‌లతో సమావేశాలు
- గొల్లపూడిలోని బిసి భవన్‌లో నిర్వహణ..
- కుల, చేతి వృత్తులదారులకు గౌరవప్రదమైన జీవితమే లక్ష్యం
- చేనేత, జౌళిశాఖా మంత్రి యస్. సవిత..



**అమరావతి, నవంబర్ 2 :**

మారుతున్న అభిరుచులకు అనుగుణంగా కుల, చేతివృత్తులకు ఆధునిక హంగులు సమకూర్చుతూ, చేతివృత్తుదారులకు గౌరవప్రదమైన జీవనంతో కూడిన ఆర్థిక భరోసా కల్పించే దిశగా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని చేనేత జౌళిశాఖామంత్రి యస్. సవిత పేర్కొన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబం నుంచి ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దాలనే లక్ష్యంలో భాగంగా ఆదరణ 3.0తో పాటు స్వయం ఉపాధి పథకాల కింద కుల, చేతివృత్తిదారులకు అత్యాధునిక పరికరాలు అందించాలని యోచిస్తోంది.

(మిగతా 2లో)

# సునీత సరండర్

**ఛత్తీస్‌ఘడ్ పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోఇస్టు కీలక నేత సునీతక్క మావోఇస్టు పార్టీకి మరో భారీ దెబ్బ**

**ఛత్తీస్‌ఘడ్, నవంబర్ 2 :**



మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. కీలక మహిళా నేత సునీతక్క లొంగిపోయింది. ఛత్తీస్‌గఢ్ పోలీసుల ఎదుట కొంతమంది మావోయిస్టులతో కలిసి సరెండర్ అయింది. సందర్భంగా లొంగిపోయిన మావోయిస్టుల మీదున్న రివార్డులను పోలీసులు అందజేశారు. కాగా, సునీత 2022లో మావోయిస్టు పార్టీలో చేరారు. మాడ్ ప్రాంతంలో ఆరు నెలల పాటు శిక్షణ పొందారు. పార్టీలో కీలక నేతగా ఎదిగారు.అనేక దాడుల్లో కీలక పాత్ర పోషించారు. అయితే.. సునీత లొంగుబాటు ఒక ముఖ్యమైన విజయంగా అధికారులు అభివర్ణించారు. సునీతకు పునరావసంతో పాటు రివార్డులు

(మిగతా 2లో)

# ఆస్ట్రేలియాపై భారత్ గెలుపు

- 20 ఓవర్లలో 186 పరుగులతో 6వికెట్లు కోల్పోయిన ఆస్ట్రేలియా..
- 20 ఓవర్లలో 5వికెట్లు కోల్పోయి 188 రన్నులతో భారత్ విజయం...
- రెండో టి 20లో ఘోర పరాజయం పాలై 3వ మ్యాచ్‌లో ప్రతీకారం తీర్చుకున్న భారత్
- టి 20 మ్యాచ్‌లో 5వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం..






**హెూబర్ట్, నవంబర్ 2 :**

ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టీ20లో టీమిండియా ఘన విజయం సాధించింది. ఆదివారం హెూబర్ట్ వేదికగా బెల్లెరివ్ ఓవల్ లో జరిగిన హాయ్ స్కోరింగ్ మ్యాచ్ లో టీమిండియా 5 వికెట్ల తేడాతో విజయం సాధించి ఆతిథ్య ఆస్ట్రేలియాకు షాక్ ఇచ్చింది.భారీ ఛేజింగ్ లో వాషింగ్ టన్ సుందర్ (23 బంతుల్లో 49: 3 ఫోర్లు, 4 సిక్సర్లు) అద్భుత క్యామియోతో పాటు మిగిలిన టీమిండియా బ్యాటర్లు తలో చేయి వేసి జట్టుకు విజయాన్ని అందించారు. మొదట బ్యాటింగ్ చేసిన

(మిగతా 2లో)

# ఫ్రెండంటే వీడేరా..!

**అట్టహాసంగా పూర్వపు విద్యార్థుల కలయిక**



**నల్లమాడ, నవంబర్ 2 :**

స్కూల్ డేస్.. ప్రతి ఒక్కరికీ స్కూల్ డేస్ ఎన్నో మధుర జ్ఞాపకాలనిస్తాయి. వాటిని నెమరేసుకుంటూ, తమ గురువులను సత్కరించి ఆనందించి ఆ పాత మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకునేందుకు పూర్వపు విద్యార్థులు ఆత్మీయ కలయిక అంటూ తమ పాఠశాలల్లో కార్యక్రమాలను నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారిపోయింది. ఈనేపథ్యంలో శ్రీ సత్యసాయి జిల్లా నల్లమాడ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93 పదవతరగతి స్నేహ బృందం కలసి ఫ్రెండంటే వీడేరా..! అనే థీంతో చిననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని ఆనందించారు. వందమందికి పైగా హాజరైన పూర్వపు విద్యార్థులు 32 ఏళ్ల తర్వాత కలసి పాఠశాలలో వారు చదువుకున్న రోజుల్లో చేసిన అల్లర్లు, చిలిపి పనులూ, ఆటలూ, పాటలూ..

(మిగతా 2లో)

# బాధ్యత లేని ప్రభుత్వం



(మొదటి పేజి (తరువాయి)

ముందురోజే సమాచారం ఇచ్చానని ఆలయ ధర్మకర్త చెప్పారు. కాశీబుగ్గలో స్థానిక పోలీసులు ఏం చేస్తున్నారు?. కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిగి.. ప్రభుత్వ నిర్లక్ష్యం బయటపడాలి. తిరుపతి, సింహాచలం ఘటనల్లో ఎవరి మీద చర్యలు తీసుకున్నారు?. పోలీసులు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం కాదా..?. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా? లేదా?" అంటూ బొత్స ప్రశ్నించారు.సనాతన ధర్మం అని పెద్ద పెద్ద మాటలు చెప్తారు. బయటకు చెప్పే మాటలు వేరు.. చేష్టలు వేరు.. దేవుడికి కూడా కోపం ఉంది. అందుకే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. సమగ్ర విచారణ జరపాలి. భవిష్యత్లో ఇలాంటి ఘటనలు జరక్కుండా చూడాలి. ప్రభుత్వ పెద్దలు ఎవరు బాధ్యత వహిస్తారో చెప్పాలి. సిట్టింగ్ లేదా రిటైర్డ్ జడ్జితో విచారణ జరపాలి. అప్పుడే వాస్తవాలు బయటకు వస్తాయి. నిమిత్తమాత్రులం అంటే కుదరదు.. ప్రజలకు సమాధానం చెప్పాలి. నష్ట పరిహారం రూ. 25 లక్షలు ఇవ్వాలి" అని బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు.

మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు ఇవ్వాలి: సీదిరి

సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కాశీబుగ్గ తొక్కిసలాట జరిగింది. మహిళలే అధికంగా చనిపోయారు. వైఎస్ జగన్ ఆదేశాల మేరకు బాధితులకు ప్రాథమిక వైద్య సహాయం అందించాం.. ఈరోజు వైఎస్సార్సీపీ నేతలు అందరం కలిసి బాధితులను పరామర్శించాం. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాం..రెడ్ బుక్ తప్ప... రూల్ బుక్ ఉందా..?: కన్నబాబు

కురసాల కన్నబాబు మాట్లాడుతూ.. కాశీబుగ్గ ఘటన కలిచివేసింది.. క్షతగాత్రులంతా నిరుపేదలు. నిమితమాత్రులమంటూ బాబు వైరాగ్యం ప్రదర్శిస్తున్నాడు. ప్రైవేట్ ఆలయం అని మాట్లాడుతున్నారు. ఆసుపత్రులను ప్రైవేటుకు ఇచ్చినట్టు.. ఆలయాలను కూడా ప్రైవేటుకు ఇస్తున్నామని చెప్పండి. సినిమా హీరోయిన్ వస్తే రోప్ పార్టీ వేసి భద్రత ఇచ్చినప్పుడు ఇక్కడ ఎందుకు భద్రత ఇవ్వలేదు. ఆలయాల్లో భద్రత కోసం ప్రభుత్వం దగ్గర ప్రణాళిక ఉందా.? రెడ్ బుక్ తప్ప... రూల్ బుక్ ఉందా..?. ఇది ప్రైవేట్ ఆలయం అంటున్నారు.. తిరుపతి, సింహాచలంలో జరిగిన ఘటన మాటేంటి..? కాశీబుగ్గలో జరిగింది ప్రైవేట్ ఘటన కాదు.. ప్రభుత్వం బాధ్యత వహించాలి. కష్టం అంటే జగన్ ముందుంటారు.

# చేతి వృత్తిదారులకు భరోసా



(మొదటి పేజి (తరువాయి)

దీర్ఘకాలిక ఉపాధి అందించాలనే సంకల్పంతో ప్రణాళికలు రూపొందిస్తోంది. దీనిలో భాగంగా బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ కులాల కార్పొరేషన్ చైర్మన్లతో సోమవారం నుంచి మూడ్రోజుల పాటు ఆత్మీయ సమావేశాలకు శ్రీకారం చుట్టింది. ఈ సమావేశాల్లో ఆయా చేతివృత్తిదారులకు ఎటువంటి ఆధునిక పరికరాలు అందించాలనే విషయమై ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, కుల సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత భేటీ కానున్నారు. సోమ, మంగళ, బుధవారాల్లో విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఈ సమావేశాలకు సంబంధించిన సమాచారాన్ని ఆయా కార్పొరేషన్ల పాలకమండళ్ల సభ్యులకు, కుల సంఘ పెద్దలకు సమాచారమందించారు. రాష్ట్రంలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ కులాలకు చెందిన 57 కార్పొరేషన్లు ఉన్నాయి. వాటిలో 34 కార్పొరేషన్లకు పాలక మండళ్లను కూటమి ప్రభుత్వం నియమించింది. త్వరలో మిగిలిన పాలక మండళ్లను సైతం నియమించే ప్రక్రియ ఇప్పటికే చేపట్టింది. అత్యాధునిక పరికరాలతో శాశ్వత ఉపాధి

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు పెద్దపీట వేస్తూ వస్తున్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాల కోసం సబ్సిడీ రుణాలు అందజేయడంతో పాటు ఆదరణ పథకాన్ని కూడా అమలు చేశారు. చేతివృత్తిదారులకు, కులవృత్తిదారులకు అవసరమైన పరికరాలను అందజేశారు. 2019 ఎన్నికల తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం సబ్సిడీ రుణాలు, ఆదరణ పథకాన్ని నిలిపేసింది. అదే సమయంలో వచ్చిన కోవిడ్ కూడా కులవృత్తులు, చేతివృత్తులపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో వివిధ ఆయా వృత్తులపై ఆధారపడిన బీసీల జీవనం నరకప్రాయంగా మారింది. రోజులు గడవడమే భారంగా మారింది. ఈ సమయంలో నాలుగో పర్యాయం అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు గౌరవ ప్రదమైన జీవనంతో పాటు శాశ్వత ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయసాగారు. తూతూ మంత్రంగా పరికరాలు అందజేసి చేతులు దులుపుకోకూడదని నిర్ణయించారు. ఆధునిక పోటీ ప్రపంచంలో కుల, చేతివృత్తుదారులు నిలదొక్కుకునేలా అత్యాధునిక పరికరాలు అందజేయాలని ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా సబ్సిడీ రుణాలు అందజేయడంతో పాటు ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుడుతున్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే ఏవిధమైన పరికరాలు కావాలో క్షేత్రస్థాయిలో నేరుగా లబ్ధిదారుల నుంచే వివరాలు సేకరించారు. విజయవాడలో నిర్వహించే ఆత్మీయ సమావేశంలో కార్పొరేషన్ల చైర్మన్లు, డెరెక్టర్లు, కుల సంఘాల పెద్దల నుంచి కూడా అభిప్రాయాలు తెలుసుకోనున్నారు. ఆయా కార్పొరేషన్లకు జనాభా ధామాషా ప్రకారం ఎంతమేర నిధులు కేటాయింపుపైనా ఈ సమావేశంలో చర్చించనున్నారు. చైర్మన్ల బాధ్యతలు, విధులు వంటి విధానాల రూపకల్పనపైనా నిర్ణయం తీసుకోనున్నారు.

మొదటిరోజు 10 కార్పొరేషన్ చైర్మన్లతో...

సోమవారం మూడ్రోజుల పాటు విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించనున్నారు. మొదటి రోజు ఆత్మీయ సమావేశానికి 10 కార్పొరేషన్ చైర్మన్లను, డైరెక్టర్లను, ఆయా కుల సంఘాల పెద్దలను బీసీ సంక్షేమశాఖ అధికారులు ఆహ్వానించారు. శెట్టి బలిజ, కళింగ, కురుబ/కురుమ, పద్మశాలి, నగరాలు, గవర, వన్యకులక్షేత్ర, కుమ్మరి శాలివాహన, గౌడ, రజక కార్పొరేషన్లకు చెందిన పాలక మండళ్లతో మంత్రి సవిత భేటీ కానున్నారు.

లిరెండో రోజున ఏడు పాలక మండళ్లతో...లి

రెండో రోజైన మంగళవారం నాయీబ్రాహ్మణ, అగ్నికులక్షత్రియ, వడ్డెర, కొప్పుల వెలమ, వాల్మీకి/బోయ, తూర్పు కాపు/గాజుల కాపు, యాదవ కార్పొరేషన్ పాలక మండళ్లతో మంత్రి సవిత ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు.

లిమూడో రోజు 17 పాలక మండళ్లతో...లి

చివరిది మూడో రోజైన బుధవారం 17 పాలక మండళ్లతో మంత్రి సవిత భేటీ కానున్నారు. ఈ సమావేశానికి అరెకాటికా, ముదలియార్, కృష్ణ బలిజ / పూసల, కురాకుల / పొందార, కుంచిటి వక్కలిగ, వీరశైవ లింగాయిత్, దాసరి, బొందిలి, నాగవంశం, పలా-ఏకారి, జంగం, వడ్డేలు, బెస్తా, సగర/ఉప్పర, నూర్ భాషా/దూదేకుల, మస్త్యకర, విశ్వ బ్రాహ్మిణ్ కార్పొరషన్లకు చెందిన చైర్మన్లు, డైరెక్టర్లు, కుల పెద్దలు పాల్గొననున్నారు.

లిబీసీల గౌరవప్రదమైన జీవనమే లక్ష్యంలి

టీడీపీ ఆవిర్భావం నుంచి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తోంది. అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ బీసీలకు మేలు చేసే పథకాలనే టీడీపీ ప్రభుత్వాలు అమలు చేస్తూ వస్తున్నాయి. ముఖ్యంగా సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు లభించేలా కృషి చేస్తున్నారు. స్వయం ఉపాధి రుణాలు, ఆదరణ పథకాలతో కుల, చేతివృత్తులకు అండగా నిలిచారు. మారుతున్న కాలానుగుణంగా కుల, చేతివృత్తులకు సాంకేతిక అందించేలా అత్యాధునిక పరికరాలను అందజేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. త్వరలో ఏర్పాటు చేయబోయే స్వయం ఉపాధి యూనిట్లు, ఆదరణ 3.0 పథకంలో శాశ్వత ఉపాధి అందజేసేలా ప్రణాళికలు రూపొందించారు. ఇప్పటికే లబ్ధిదారుల నుంచి ఏ ఆధునిక పరికరాలు కావాలో..? ఇప్పటికే అభిప్రాయాలు సేకరించాం.ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్ల అభిప్రాయాలు తెలుసుకోడానికి మూడ్రోజుల పాటు ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నాం. కార్పొరేషన్లకు నిధులు, విధులు కేటాయింపుపైనా నిర్ణయాలు తీసుకోనున్నాం. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కుల, చేతివృత్తిదారులకు గౌరవప్రదమైన జీవనంతో పాటు ఆర్థిక భరోసా కలించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.

# నింగిలోకి బాహుబలి రాకెట్

(మొదటి పేజి (తరువాయి)

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఆదివారం కీలక రాకెట్ ప్రయోగం చేపట్టింది. 'సీఎంఎస్-03' ఉపగ్రహంతో కూడిన 'ఎల్వీఎం3-ఎం5' వాహక నౌక శ్రీహరికోట నుంచి నింగిలోకి దూసుకెళ్లింది. సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ లోని రెండో ప్రయోగ వేదిక నుంచి దీన్ని ప్రయోగించారు. ఈ ఉపగ్రహం బరువు 4,410 కిలోలు. దీన్ని జియో సింక్రోనస్ ట్రాన్స్ఫర్ ఆర్బిట్ (జీటీవో)లోకి ప్రవేశపెట్టింది. భారత భూభాగం నుంచి ఈ కక్ష్యలోకి ప్రయోగించిన శాటిలైట్లన్నింటిలోకీ ఇదే అత్యంత బరువైనది. ఈ ప్రయోగంపై ఇస్రో ఛైర్మన్ నారాయణన్ కీలక కామెంట్స్ చేశారు.'ఎల్వీఎం3-ఎం5' రాకెట్ %జమీ%-05 శాటిలైట్ ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టిందని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ అన్నారు. ఇది ఎల్ వీఎం సిరీస్ లో 8వ విజయం అని ఆయన తెలిపారు. గతంలో చంద్రయాన్ - 3 ప్రయోగంలో 'సీఎంఎస్-03 రాకెట్ విజయవంతంగా చంద్రుడి సౌత్ పోల్ పై ల్యాండర్, రోవర్ ని దింపిందని గుర్తు చేశారు. ఈ ప్రయోగాన్ని సక్సెస్ చేసిన ఇస్రో ఫ్యామిలీ మొత్తానికి అభినందనలు అంటూ, అందరూ ఐకమత్యంగా, లక్ష్యంతో పనిచేశారని వెల్లడించారు. బాహుబలి రాకెట్ ద్వారా మరెన్నో శాటిలైట్లని నింగికి పంపే వీలుందని, మొదటిసారి క్రియోజనిక్ ఇంజన్ లో రీఇగ్నైట్ విజయవంతంగా జరిగిందని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తెలిపారు.ఇక సీఎంఎస్-03 ఉపగ్రహం విషయానికి వస్తే.. దీని ద్వారా సమాచార వ్యవస్థ మెరుగు పడటంతో పాటు సముద్ర వాతావరణ పరిస్థితులను తెలుసుకోవచ్చు. ప్రధానంగా భారత నౌకాదళం కోసం దీన్ని రూపొందించారు. కడలిలో మోహరించిన మన యుద్ధనౌకలు, జలాంతర్గాములు, భూ నియంత్రణ కేంద్రాలతో భద్రమైన కమ్యూనికేషన్లు సాగించేందుకు ఈ శాటిలైట్ తోడ్పాటు అందిస్తుంది. భారత తీరం నుంచి 2000 కిలోమీటర్ల దూరం వరకూ విస్తరించిన సాగర జలాల్లో సేవలు అందించగలదు. దీన్ని జీశాట్-7ఆర్ అని కూడా పిలుస్తారు. జీశాట్-7 స్థానంలో దీన్ని ప్రయోగించారు......................

# ఆస్ట్రేలియాపై భారత్ గెలుపు

(మొదటి పేజి (తరువాయి)

ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. ఆ తర్వాత ఛేజింగ్ లో ఇండియా 18.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 188 పరుగులు చేసి గెలిచింది.

భారీ లక్ష్య ఛేదనలో ఇండియాకు ఎప్పటిలాగే ఓపెనర్ అభిషేక్ శర్మ ,మెరుపు ఆరంభాన్ని ఇచ్చాడు. ఫోర్లు, సిక్సర్లతో పవర్ ప్లే లో జట్టు స్కోర్ ను ముందుకు తీసుకెళ్లాడు. మంచి టచ్ లో కనిపించిన అభిషేక్ ను ఎల్లిస్ స్లో బాల్ తో ఔట్ చేశాడు. ఈ సిరీస్ లో చెత్త ఫామ్ లో ఉన్న శుభమాన్ గిల్ 15 పరుగులే చేసి నిరాశపరిచాడు. సూర్య ఉన్నంత సేపు మెరుపులు మెరిపించినా వెంటనే ఔటయ్యాడు. ఐదో స్థానంలో అక్షర్ పటేల్ తక్కువ స్కోర్ కే ఔటై నిరాశపరిచాడు. దీంతో ఇండియా విజయం అసాధ్యమనే భావన కలిగింది. అయితే ఇక్కడ నుంచే అసలైన ఆట మొదలయింది.

ఆరో స్థానంలో బ్యాటింగ్ కు వచ్చిన సుందర్ మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. తిలక్ వర్మ సహాయంతో జట్టును ముందుకు తీసుకెళ్లాడు.మరో ఎండ్ లో తిలక్ కూడా బ్యాట్ ఝులిపించడంతో ఇండియా వేగంగా పరుగులు రాబట్టింది. ముఖ్యంగా సుందర్ సిక్సర్లతో విరుచుకుపడడం హైలెట్ గా మారింది. తిలక్ వర్మ ఔటైనా జితేష్ చివర్లో మెరుపు ఇన్నింగ్స్ ఆడడంతో ఇండియా మరో 9 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఆస్ట్రేలియా బౌలర్లలో ఎల్లిస్ మూడు.. మార్కస్ స్టోయినిస్, బార్ట్ లెట్ తలో వికెట్ తీసుకున్నారు.

రెచ్చిపోయిన డేవిడ్, స్టోయినిస్:

టాస్ ఓడి మొదట బ్యాటింగ్ కు దిగిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. డేవిడ్ 74 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అర్ష్‌దీప్ సింగ్ మూడు.. వరుణ్ చక్రవర్తి రెండు.. శివమ్ దూబే ఒక వికెట్ పడగొట్టారు. ఆసీస్ ఇన్నింగ్స్ విషయానికి వస్తే తొలి ఓవర్ లోనే ప్రమాదకర ట్రావిస్ హెడ్ (6)ను అర్షదీప్ సింగ్ ఔట్ చేశాడు. మూడో ఓవర్ లో జోష్ ఇంగ్లిస్ (1) ను పెవిలియన్ కు పంపి కంగారులకు డబుల్ షాక్ ఇచ్చాడు. 14 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయా ఆస్ట్రేలియా జట్టును కెప్టెన్ మిచెల్ మార్ష్ తో పాటు టిమ్ డేవిడ్ ఆదుకున్నారు.

పవర్ ప్లే లో వేగంగా ఆడుతూ పరుగుల వరద పారించారు. ఒక ఎండ్ లో మార్ష్ తడబడుతున్నా మరో ఎండ్ లో డేవిడ్ రెచ్చిపోయి ఆడాడు. మూడో వికెట్ కు 59 పరుగులు జోడించిన తర్వాత 11 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద మార్ష్ ఔటయ్యాడు. ఐదో స్థానంలో బ్యాటింగ్ కు వచ్చిన మిచెల్ ఒవేన్ ని వరుణ్ చక్రవర్తి తొలి బంతికే పెవిలియన్ కు పంపాడు. దేంతో ఆస్ట్రేలియా 73 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడినట్టుగా కనిపించింది. అయితే టిమ్ డేవిడ్, మార్కస్ స్టోయినిస్ ఆకాశమే హద్దుగా చెలరేగారు.

భారత బౌలర్లపై ఆధిపత్యం చూపిస్తూ స్కోర్ కార్డును పరుగులు పెట్టించారు. ఈ క్రమంలో 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసిన డేవిడ్ 74 పరుగుల వద్ద ఔటవ్వడంతో ఇండియాకు బిగ్ రిలీఫ్ లభించింది. డేవిడ్ ఔటైన తర్వాత స్టోయినిస్ షో మొదలయింది. చివరి వరకు క్రీజ్ లో ఉండి జట్టుకు భారీ స్కోర్ అందించాడు.

# ఫ్రెండంటే వీడేరా..!



(మొదటి పేజి (తరువాయి)

గుర్తు చేసుకుని ఆనందించారు. ముందుగా హాజరైన పూర్వపు విద్యార్థులు (ప్రస్తుతం పెద్దలే) అటెండెన్స్ ద్వారా పరిచయం చేసుకున్నారు. హాజరైన తమ గురువులు ఆజాద్‌బాషా, దేవవరం, సుబహాన్‌లను పూలపాన్పుపై నడిపిస్తూ సాదరంగా వేదికపైకి ఆహ్వానించి ఆశీస్సులు పొందారు. తాము చదువుకున్న రోజుల్లో తమకు పాఠాలు బోధించి స్వర్గస్తులైన కొందరు ఉపాధ్యాయులకు, కొందరు తమ తోటి సహచరులకు రెండు నిమిషాలపాటు మౌనం పాటించి నివాళు లర్పించారు. పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక్కొక్కరుగా మాట్లాడుతూ 32ఏళ్ల క్రితం తమ తరగతి గదిలోని విషయాలను గుర్తు చేసుకున్నారు. అప్పట్లో తప్పుచేసిన ప్పుడు తమ గురువులు వేసిన దండనలు గుర్తు చేసుకుని నవ్వుకున్నారు. ఆరోజుల్లో గురువులపై భక్తిభావంతో కూడిన గౌరవంతో ఉండటం వల్లే తాము ఉన్నత స్థానాలకు ఎదిగామన్నారు. ఒక్కో ఉపాధ్యాయుడితో తమకున్న అనుబంధాలను గుర్తు చేసుకున్నారు. అప్పుడ ప్పుడే అభివృద్ధి చెందుతున్న పాఠశాలలో పీఈటీగా వచ్చి విద్యార్థులకు క్రమశిక్షణలోపెట్టి, క్రీడల పరంగా విద్యార్థులు రాణించి పాఠశాలకు మంచి గుర్తింపు వచ్చే విధంగా చేసిన దివంగత పీఈటీ నాగభూషణం సేవలను కొనియాడారు. ఒక్కో ఉపాధ్యాయుడి నుంచి ఒక్కో గుణాన్ని, పట్టుదలను నేర్చుకుని జీవితంలో రాణించ గలగడం తమకెంతో ఆనందంగా వుందన్నారు. రూపు రేఖలు కూడా మారిపోయి 50వ పడిలో అడుగిడుతున్న సమయంలో 1992-93 పదవతరగతి స్నేహ బృందం కలవడం ఓ గొప్ప అనుభూతిగా మిగులుతుందని తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో ఎన్నో ఏళ్లనుంచి కొరతగా వున్న సభావేదిక నిర్మాణం, సర్వేపల్లి రాధాక్రిష్ణన్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని విద్యార్థులు తెలిపారు. అదేవిధంగా పాఠశాల ప్రాంగణంలోనే వున్న విభిన్న ప్రతిభావంతుల పాఠశాలకు అవసరమైన కుర్చీలు, టేబుళ్లు అందజేస్తామని తెలిపారు.అనంతరం అప్పటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులతో ముడిపడి వున్న బంధాన్ని వారు గుర్తుకు చేసుకున్నారు. మధ్యమధ్యలో ఫ్రెండంటే వీడేరా అనే ఊతపదంతో విద్యార్థులు చేసిన చిలిపి అల్లరితో ఉపాధ్యాయులు కూడా ఆనందించారు. తమ గురువులతో కలసి ముందుగా ఏర్పాటు చేసిన విందుభోజనాన్ని ఆరగించారు. అనంతరం స్నేహ బృందానికి అందరికీ ఒక్కో జ్ఞాపికను అందజేశారు. గురువులకు దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. మహిళల (అప్పటి విద్యార్థినులకు) సారెను అందజేశారు. అందరూ కలసి ఓ గ్రూప్ ఫోటోను దిగి చిందులేశారు. చివరిగా భోజన సౌకర్యంతో పాటు తమ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహకారాన్నిచ్చిన గ్రామస్థులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు రషీద్‌ఖాన్‌కు దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.



# సోము వీర్రాజుకు అవకాశం

(మొదటి పేజి (తరువాయి)

టీడీపీకి ఫ్లోర్ లీడర్లు ఉన్నారు. కానీ బీజేపీకి లేరు. దీంతో ఈ పదవికి సోము వీర్రాజును తాజాగా ఆ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది.ఇక గతంలో అంటే 2014 అనంతరం సోము వీర్రాజు.. ఎమ్మెల్సీగా పని చేసిన సంగతి తెలిసిందే. అంతేకాదు.. అదే సమయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా ఆయన పని చేశారు. ఆ తర్వాత అంటే.. 2024 ఎన్నికలకు కొన్ని మాసాలకు ముందు ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురందేశ్వరిని పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. ఇంతలో 2024 సార్వత్రిక ఎన్నికలతోపాటు ఏపీ అసెంబ్లీ జరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాయి. ఈ ఎన్నికల్లో కూటమిలోని పార్టీలు 175 స్థానాలకు గాను 164 స్థానాలను కైవసం చేసుకున్నాయి. ఇక ఈ ఎన్నికల్లో రాజమండ్రి లోక్ సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా దగ్గుబాటి పురందేశ్వరి బరిలో నిలిచి గెలిచారు. అటు ఎంపీగా.. ఇటు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఆమెపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా ఇటీవల మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్‌ను ఆ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది.

# చేపలు పట్టిన రాహుల్

(మొదటి పేజి (తరువాయి)

కాంగ్రెస్ అగ్రనేత, రాయబరేలీ ఎంపీ రాహుల్ గాంధీ బిహార్ శాసనసభ ఎన్నికల ప్రచారాన్ని వినూత్నంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం బెగుసరాయ్ జిల్లాలో ప్రచారం నిర్వహించిన రాహుల్ గాంధీ .. స్థానిక మత్స్యకారులతో కలిసి చెరువులో దిగిన చేపలను వేటాడారు. దీనికి సంబంధించిన వీడియో కాంగ్రెస్ పార్టీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా షేర్ చేసింది. వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) వ్యవస్థాపకుడు, మహాఘటబంధన్ డిప్యూటీ సీఎం అభ్యర్థి ముకేశ్ సాహ్నీ, రాహుల్ గాంధీలు కలిసి బోటులో ఓ చెరువులోకి వెళ్లారు. ఈ క్రమంలోనే చేపలు పట్టేందుకు తన ఒంటిపై దుస్తులు విపి, బనియన్, షాట్‌తో ముకేశ్ సాహ్నీ చెరువులోకి దిగారు. అనంతరం కొద్దిసేపటికే రాహుల్ గాంధీ సైతం నీళ్లలో దూకి జాలర్లతో కలిసి చేపలు పట్టి ఈత కొట్టారు. కాంగ్రెస్ నేత కన్హయ కుమార్ కూడా వారి వెంట ఉన్నారు.ఈ క్రమంలోనే మత్స్యకారులతో మాట్లాడి వారి సమస్యలను రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారు. వేట నిషేధిత కాలంలో మూడు నెలల వారి కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం, బీమా సౌకర్యం, చేపల మార్కెట్ల ఏర్పాటు, మత్స్య సంపద వృద్ధికి జలవనరుల పునరుద్ధరణ వంటి హామీలను ఇచ్చారు. ఇక, రాహుల్ గాంధీ సైతం ఎక్స్‌లో ఈ ఫోటోలను పంచుకున్నారు.

# సునీత సరండర్

(మొదటి పేజి (తరువాయి)

అందజేసినట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.ఇదిలా ఉంటే.. నిన్ననే మావోయిస్టులు తమ ఆయుధాలను వదిలి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని, గత నెలలో గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయిన అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు కామ్రేడ్లకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. లొంగిపోవాలనుకున్న మావోయిస్టులు తనను సంప్రదించొచ్చు అంటూ మొబైల్ నెంబర్‌ను ఇచ్చారు. దేశంలోని మేధావులు, ప్రజాస్వామ్య ప్రేమికులు, గిరిజన శ్రేయోభిలాషులు తమ నిర్ణయాన్ని అర్థం చేసుకుని మద్దతు ఇవ్వాలని మల్లోజుల వేణుగోపాల్ రావు విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబు అభినందనలు



**అమరావతి, నవంబర్ 2 :**

ఇస్రో శాస్త్రవేత్తలు నింగిలోకి ప్రవేశపెట్టిన బాహుబలి ఎల్ వీ ఎం-3, ఎం -5 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఆదివారం నింగిలోకి ఎల్ వీ ఎం-3, ఎం -5 రాకెట్ దూసుకెళ్లింది. సీఎంఎస్-03 ఉపగ్రహాన్ని నింగిలోకి ఎల్ వీ ఎం-3, ఎం -5 రాకెట్ మోసుకెళ్లింది. సీఎంఎస్-03 ఉపగ్రహం బరువు 4,410 కిలోలు ఉంది. ఇస్రో ప్రవేశపెట్టిన ఉపగ్రహాల్లో సీఎంఎస్-03 అతిపెద్దది.భారత్‌కు సమాచార సేవలు అందించనుంది సీఎంఎస్-03 ఉపగ్రహం. స్వదేశీ పరిజ్ఞానంతో ఈ ఉపగ్రహం తయారైంది. పదేళ్లపాటు ఇంటర్నెట్ సేవలని ఈ ఉపగ్రహం అందించనుంది. ఈ నేపథ్యంలో సీఎంఎస్-03 ప్రయోగం విజయవంతంపై ఇస్రో శాస్త్రవేత్తలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి అచ్చెన్నాయుడులు అభినందనలు తెలిపారు.

# మైపాడు బీచ్‌లో విషాదం

## శెలవురోజు జీవితానికే సెలవిచ్చిందని పలువురి దిగ్భ్రాంతి



**నెల్లూరు, నవంబర్ 2 :**

నెల్లూరు జిల్లాలో ఆదివారం తీవ్ర విషాదం నెలకొంది. ఇందుకూరుపేట మండలం మైపాడు బీచ్‌లో ఈతకెళ్లి ముగ్గురు యువకులు మృతి చెందారు.మృతి చెందిన యువకులు నారాయణరెడ్డిపేటకి చెందిన వారిగా గుర్తించారు.ఆదివారం సెలవు దినం కావడంతో నారాయణరెడ్డిపేటకు చెందిన విద్యార్థులు మహ్మద్, ఉమయున్, సమీద్‌లు మైపాడు బీచ్‌లో ఈతకొట్టేందుకు వెళ్లారు. అయితే లోతైన ప్రాంతాలోకి వెళ్లడంతో వీరంతా గల్లంతు అయ్యారు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. ఘటనాస్థలికి వెంటనే చేరుకున్న మెరైన్ పోలీసులు,సముద్రంలో గాలించి మృతదేహాలని వెలికి తీశారు. వీరంతా ఇంటర్మీడియట్ చదువుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ ఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది. విద్యార్థులకు శెలవురోజు జీవితానికే శెలవిచ్చినట్లైందని చూపరులు, బంధువులు కంటతడిపెట్టారు.

# మట్కా నిర్వాహకుల అరెస్ట్

## పట్టణ సీఐ ఆరోహణరావు..

**తాడిపత్రి, నవంబర్ 2:**
పట్టణంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం ప్రక్కనున్న స్మశాన వాటిక వద్ద ముగ్గురు మట్కా నిర్వాహకులను అరెస్ట్ చేశామని పట్టణ సీఐ ఆరోహణరావు తెలిపారు. పట్టణ పోలీసు స్టేషన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీఐ ఆరోహణ రావు మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఎస్పీ జగదీశ్, తాడిపత్రి సబ్ డివిజనల్ ఆఫీసర్ ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఉత్తర్వుల మేరకు మట్కా గురించి రాబడిన సమాచారం మేరకు బంకమడి వీధికి చెందిన మెహతర్ మహమ్మద్ రజాక్, విజయ నగర్ కాలనికి చెందిన మంగళ వెంకట రమణ, నందలపాడుకు చెందిన రాము అను ముగ్గురు వ్యక్తులు తాడిపత్రిలోని శివాలయం పక్కన స్మశానం రోడ్ నందు మట్కా రాస్తున్నారననే సమాచారంతో వారిని తన సిబ్బంది సహాయంతో స్వాధీనంలోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ. 60,100 సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ ఎస్ఐ చిన్న గౌస్ పాల్గొన్నారు.


వివరాలు వెల్లడిస్తున్న పట్టణ సీఐ ఆరోహణ రావు

# బాధితుడికి నగదు వితరణ

## ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ దాతృత్వం..

**తాడిపత్రి, నవంబర్ 2:**
పట్టణంలోని స్వామి వివేకానంద పాఠశాలలో ఆదివారం ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పుట్లూరు మండలం గోపురాజుపల్లి గ్రామానికి చెందిన దినసరి కూలీ బయమ్మకు నగదు వితరణ గావించారు. ఈసందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ వర్కింగ్ ప్రెసిడెంట్ నారుబోయిన శంకర్ మాట్లాడుతూ పుట్లూరు మండలం గోపరాజు పల్లి గ్రామంలో కూలి పనులు చేసుకుంటూ బ్రతుకు జీవనం సాగిస్తున్న జయ రంగారెడ్డి ప్రమాదానికిగురై అనంతపురంలోని ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. ఆయన కాలు మూడు చోట్ల విరగడంతో, ఆపరేషన్‌కు ఐదు లక్షల రూపాయలు ఖర్చవుతుందని సేవా సంస్థ దృష్టికి రావడంతో వారి కుటుంబంయొక్క ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని జయ రంగారెడ్డి భార్య బయమ్మకి 20వేల రూపాయలు నగదు అందజేశామని తెలిపారు. సేవా సంస్థ అధ్యక్షులు రామాంజ నేయులు మాట్లాడుతూ ఆర్థికంగా చితికిపోయిన నిరుపేద కుటుంబాలకు ఉద్యోగ ఉపా ధ్యాయ సామాజిక సేవ సంస్థ అండగా నిలబడమే ధ్యేయంగా పనిచేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గురప్ప, అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి, కన్వీనర్ దోగురు శ్రీహరి, ట్రెజరర్ శ్రీ రంగయ్య, ఉపాధ్యక్షులు కుమారస్వామి, సభ్యులు లక్ష్మీనారాయణ, వెంకటయ్య, హరి నారాయణ, విజయ్ కుమార్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి పాల్గొన్నారు.


నగదు వితరణ గావిస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ సభ్యులు

# రేషన్ షాపుల్లో తూకాలకు బదులు డబ్బాలు వాడడం చట్ట విరుద్ధం

## రేషన్ షాప్ తనిఖీ రూ. 5 వేలు అపరాధ రుసుం తూనికలు కొలతల శాఖ అధికారి శంకర్..

**యాడికి. నవంబర్ 2 :**
యాడికి మండలంలో రేషన్ డీలర్లు తునికలకు డబ్బాలు వాడటం చట్టవిరుద్ధమని తూనికలు కొలతల శాఖ జిల్లా అధికారి శంకర్ తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ప్రతినెల రేషన్ బియ్యం పంపిణీ చేస్తోందని, అందులో భాగంగా రేషన్ షాపు డీలర్లు నియమ నిబంధనలకు అనుగుణంగా , అధికారుల సూచనలను పాటిస్తూ తూనికలు కచ్చితంగా పాటించాలన్నారు. తూనికలు వేసే సందర్భంలో డబ్బాలు ఉంచడం గాని డబ్బాతో కొలిచి వినియోగదారులకు బియ్యం పంపిణీ చేస్తే అలాంటి వారికి అపరాధ రుసుం వేస్తామని పేర్కొన్నారు. ఆదివారం తూనికలు కొలతల శాఖ అధికారి శంకర్ క్షేత్రస్థాయి పరిశీలన చేశారు .
యాడికి లోని కుంట వీధిలో షాప్ నంబరు 32లో డబ్బాతో 20 కేజీలకు దాదాపు 2కేజీలు తక్కువ ఉన్నందున రూ. 5 వేల అపరాధ రుసుం విధించారు. మండలంలోని షాపు డీలర్లు వినియోగదారులకు ఖచ్చితమైన తూనికలతో రేషన్ పంపిణీ చేయాల్సిందిగా ఆయన డీలర్లకు పలు సూచనలు సలహాలు అందించారు . ఈ విషయంపై సివిల్డిటి మల్లేష్ పతి డీలర్ల సమావేశంలో ప్రజలకు కొలతలలో తేడా రాకుండా ఉండాలని డబ్బా వాడకూడదు అని డీలర్ల సమావేశంలో చెబుతున్నామన్నారు మరొక్కసారి ఎక్కడైనా రేషన్ షాప్ డీలర్లు డబ్బాతో బియ్యం వేస్తున్నారని సమాచారం తెలిసే ఇలా జరుగుతే చర్యలు తప్పవని హెచ్చరించారు. వీటిపై నాయకులు వత్తాసు పలకకూడదన్నారు.


యాడికి కుంటవీధిలో రేషన్ షాపును పరిశీలిస్తున్న తునికలు కొలతల శాఖ అధికారి శంకర్

# విశేష అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి, శ్రీ రాజరాజేశ్వరీ దేవి

**తాడిపత్రి, నవంబర్ 2:**
శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిక్షేత్రంలో కార్తీకమాసం ఉత్సవాలలో భాగంగా 12వ రోజున ఆదివారం విశేష అలంకరణతో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలోని శ్రీ రాజ రాజేశ్వరి దేవి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.


ప్రత్యేక అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి, శ్రీ రాజరాజేశ్వరీ దేవి

# ఆర్యవైశ్యుల కార్తీక వనభోజనాలు

**పామిడి, నవంబర్ 2:**
పట్టణంలోని మాడి వెంకటస్వామి తోటలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో కొత్తూరు రామ్మోమోహన్ అనురాధ కుటుంబ సభ్యులు వనభోజనం అందించారు. వందేళ్ళ ఉసిరక వృక్షానికి, తులసి మాతకు పురోహితుని ద్వార ఎద్దఎత్తున సంకల్ప పూజలు చేశారు. కార్తీకమాసం ద్వాదశి సందర్బంగా చెట్టు క్రింద ధాత్రి, దామోదర పూజలు, శివ అభిషేకం దీపారాధనలు చేపట్టారు. ఉసిరిక చెట్టు పూజలు అత్యంత పుణ్య ప్రాధంగా హిందువులు భావిస్తారని ఆర్యవైశ్యులు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం వారు వివిధ క్రీడా పోటీలు చేపట్టి గెలిచిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం ఇటీవల ఎన్నికైన ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం పాలక మండలి సభ్యులను ఘనంగా సత్కరించారు.


కొత్తూరు రామ్మోమోహన్ అనురాధ కుటుంబ సభ్యుల వనభోజనాలు.



ఉసిరక వృక్షానికి, తులసి మాతకు పూజలు చేస్తున్న దృశ్యం


పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత. కార్తీకదీపం వెలిగించిన ఎమ్మెల్యే సునీత

# పంపనూరు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు

## ఆలయ అధికారులు, పోలీసులకు ఆదేశం.. పంపనూరు ఆలయంలో ప్రత్యేక పూజలు. ఎమ్మెల్యే పరిటాల సునీత ..

**ఆత్మకూరు, నవంబర్ 2 :**
కార్తీక మాసంలో పంపనూరు సుబ్రమణ్యస్వామి క్షేత్రానికి ఎక్కువ మంది భక్తులు వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఆదివారం ఉదయం ఆమె పంపనూరు క్షేత్రాన్ని సందర్శించారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ మంజునాథ స్వామి, పార్వతి అమ్మవార్లను దర్శించుకుని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేకంగా ఆశీర్వచనాలు అందజేశారు. ఆ తర్వాత భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్తీక మాసం కావడంతో భక్తులు ఎక్కువగా రావటాన్ని ఆమె గమనించారు. ఆలయం సౌకర్యాలపై భక్తులతో మాట్లాడి తెలుసుకున్నారు. అత్యంత పవిత్రమైన కార్తీక మాసంలో భక్తులు ఎక్కువగా వస్తుంటారని అందుకు తగిన విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. పోలీసులు ప్రత్యేక రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, ఇతర మౌళిక వసతులు కల్పించాలని ఆమె ఆదేశించారు.


ప్రత్యేక అలంకరణలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి


ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు, కార్యకర్తలు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

# సిద్ధలాపురంలో ముగిసిన భాగవత సప్తాహం

## ముగింపు కార్యక్రమంలో గోపూజ .. గ్రామ సంకీర్తనలో పూర్ణ కలశాలు పట్టిన మహిళలు..

**ఆత్మకూరు, నవంబర్ 2 :**
సిద్ధలాపురం గ్రామంలో గత ఏడు రోజులుగా నిర్వహించిన భాగవత సప్తాహం ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద గోపూజ నిర్వహించి గ్రామ సంకీర్తనతో గోమాతను ఊరేగించారు. గ్రామంలోని మహిళలు పూర్ణ కళాశాలతో గ్రామ సంకీర్తన లో పాల్గొన్నారు. మంగళ వాయిద్యాలతో గ్రామ సంకీర్తన అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం ఏర్పాటైన ధార్మిక ఉపన్యాస కార్యక్రమంలో బొమ్మలాటపల్లి గిరిదాత ఆశ్రమ పీఠాధిపతి ఈశ్వరయ్య స్వామి మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్మ తన అవతార పరిసమాప్తి సమయంలో తాను భాగవతంలోకి ఎవరైతే భాగవతాన్ని భక్తిశ్రద్ధలతో పటిస్తారో వారి బాగోగులు తాను చూస్తానని పేర్కొన్నాడని భాగవతం చదివిన వారి జీవితం బాగుపడుతుందన్నారు. మనిషికి వాక్కు చెవులు కన్నులు అను మూడు ద్వారాలు సిద్ధం చేసుకుంటే భగవానుడు మన హృదయంలోకి ప్రవేశిస్తాడని, అనవసరమైన లోకాభిరామాయణానికి స్వస్తి చెప్పాలని తెలియజేశారు. దుర్మార్గుడిని పాపాత్ముడిని విమర్శిస్తూ కూర్చుంటే వాడి పాపం నీకు అంటుతుందని, నిరంతరము భగవాన్ నామస్మరణలో తరించిన భక్తులెందరి కథలో భాగవతంలో ఉన్నాయని నారదుడు అంతటివాడు నారాయణవరంలో గంగా తీరాన భాగవత సప్తాహం ప్రశాంతతను పొందాడన్నారు.
ఈ సందర్భంగా శ్రీ రాజ మునీంద్ర స్వామి మాట్లాడుతూ మానవాళికి తరుణోపాయం భాగవతమేనని, దానిని పఠించి ముక్తి పొందాలని సూచించారు. ఈ సందర్భంగా రేనాటి నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ గత వెయ్యేళ్ల తెలుగు సాహిత్యంలో రచింపబడిన గ్రంధాలన్నింటిలో భాగవతాన్ని మాత్రమే తెలుగువారు దేవాలయం మెట్లు ఎక్కించారని, మహాకవి పోతన అచ్చ తెనుగు పదాలు అధికంగా వాడి అందరికీ భాగవతాన్ని పట్టణ యోగ్యం చేశారని పేర్కొన్నారు. ఈ కారణంగానే ప్రతి వ్యక్తి భాగవతాన్ని సులభంగా పాటించగలుగుతున్నాడన్నారు. భాగవత సమాజ అధ్యక్షులు తీగల నారాయణరెడ్డి, సిద్ధలాపురం గ్రామస్తులు, భాగవత సమాజ సభ్యులు పాల్గొన్నారు.
గ్రామస్తులందరూ భాగవత సమాజ సభ్యులను సత్కరించారు. అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.


భాగవత సప్తాహం ముగింపు కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎర్రితాత ఆశ్రమ పీఠాధిపతి ఈశ్వరయ్య స్వామి


సిద్ధలాపురంలో గోమాతను ముందు ఉంచుకుని నగర సంకీర్తన నిర్వహిస్తున్న గ్రామస్తులు. సిద్ధాలాపురంలో నాగుల సంకీర్తనతో గోమాత ఊరేగింపు దృశ్యం


పంపిణీకి సిద్ధం చేసిన మొక్కలు

# నేడు ఉచితంగా ఉసిరి మొక్కల పంపిణీ

**అనంతపురం కల్చరల్, నవంబర్ 2:**
కార్తీక రెండవ సోమవారం సందర్భంగా ఉదయం 10:30 గంటలకు స్థానిక శ్రీనివాస్ నగర్ శ్రీ సీతారామాంజనేయ దేవస్థానంలో భక్తులకు ఉచితంగా ఉసిరి మొక్కలు పంపిణీ చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త ఆళ్లగడ్డ రాము తెలిపారు .ఈ మొక్కల దాత హనుమంతు ు శ్రీవారి సేవకుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. దాదాపు 300 మొక్కలు అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం కోరారు.


శ్రీకృష్ణ వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

# శ్రీకృష్ణ వృద్ధాశ్రమంలో అన్నదానం

**తాడిపత్రి, నవంబర్ 2:**
మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి భుజానికి శస్త్ర చికిత్స విజయవంతం కావడంతో, ఆయన ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శ్రీకృష్ణ వృద్ధాశ్రమంలో ఆదివారం ఎస్.వి ప్రసాద్ రెడ్డి అన్నదానం చేశారు. స్థానిక శ్రీనివాసపురంలోని శ్రీ కృష్ణ వృద్ధాశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,జేసీ ప్రభాకర్ రెడ్డి కుటుంబానికి పెద్దల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, వృద్ధులకు అన్నదానం చేశామని ఎస్.వి ప్రసాద్ రెడ్డి తెలిపారు. తాడిపత్రి అభివృద్ధి, ప్రజలు సంతోషంగా ఆనందంగా ఉండాలని కోరుకునే జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోగ్యంగా ఉండాలని కోరారు.

# వృద్ధురాలికి నిత్యసురభి సహాయం

**అనంతపురం రూరల్, నవంబర్ 2:**
నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ శ్రీమతి డాక్టర్. ఎస్. నిర్మలమురళి వృద్ధురాలు రమణమ్మకు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు సహాయం అందించారు. అనంతపురం నగర శివారులో నివాసముంటున్న రమణమ్మ ఇటీవల కింద పడడంతో ఎడమ చేయి విరిగింది. ఆమె ఆర్థిక ఇబ్బందులను గమనించిన నిర్మల ఆదివారం 32 రకాల నిత్యవసర వస్తువులు అందించారు. రఘునాథ్ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి సహకారం అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ ఆపదలోను అవసరంలో ఉన్న పేదలకు నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే ఎంతోమంది పేద కుటుంబాలకు బాసటగా నిలిచి నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. రమణమ్మ ఆరోగ్యంతో వెంటనే కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వీలున్న ప్రతి ఒక్కరూ అవసరంలను ఆపదలోనే ఉన్నవారికి సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శ్రీమతి సౌదామణి తదితరులు పాల్గొన్నారు.


చందనలో కోటి సంతకాలు సేకరిస్తున్న వైసీపీ నాయకులు

# చందనలో వైసిపి సంతకాల సేకరణ

**యాడికి. నవంబర్ 2 :**
యాడికి మండల పరిధిలోని చందన గ్రామంలో వైసిపి నాయకుడు రాగుల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ.పోస్టల్ విడుదల చేశారు. చందన గ్రామంలో రాష్ట్ర బాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు, కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు వైసిపి మండల కన్వీనర్ సంజీవ రాయుడు సహకారంతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా ఆదివారం చందన గ్రామంలో వైసిపి నాయకుల ఆధ్వర్యంలో పోస్టల్ విడుదల చేసి అనంతరం సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందన వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్సిపి అభిమానులు మహిళలు ప్రజలుపాల్గొన్నారు.


కోటి సంతకాల సేకరణ పోస్టర్ విడుదల చేస్తున్న వైసీపీ నాయకులు

# గురుకుల కళాశాల ప్రిన్సిపాల్‌గా మంజుల

**గుడిబండ, నవంబర్ 2:**
గుడిబండ ఎంజెపి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్‌గా మంజుల నియమితులైయ్యారు. ఈ సందర్భంగా స్థానిక గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహించిన ప్రసాద్ గత 15 రోజుల క్రితం పదవి విరమణ పొందారు. ఆ స్థానంలో గుడిబండ ఎం జె పి పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న ఈమెను ప్రభుత్వం ప్రిన్సిపాల్ గా నియమించింది. దీంతో ఆమె పదవి భాధ్యతలు చేపట్టారు.



ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన మంజుల

# ఘనంగా ధాత్రి పూజ, సత్యనారాయణ వ్రతం

## క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా ఉసిరిచెట్టుకు పూజలు.. భక్తిశ్రద్ధలతో కార్తీకదీపారాధన..

**ముదిగుబ్బ, నవంబర్ 2:**
కార్తీకమాసంలోని ప్రముఖ పర్వదినమైన క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా ముదిగుబ్బ పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తి, విశ్వాసాల మధ్య మహిళలు ఆదివారం ఉసిరి చెట్టు వద్ద ఘనంగా ధాత్రి పూజ, సత్యనారాయణ స్వామి వ్రతం, కార్తీక దీపారాధన నిర్వహించారు. పట్టణంలోని ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మహిళలు సాంప్రదాయ దుస్తులతో హాజరై, ఉసిరి చెట్టు చుట్టూ దీపాలు వెలిగించి, నైవేద్యాలు సమర్పించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళలు భక్తిశ్రద్ధలతో ఉసిరి చెట్టును చుట్టి ప్రదక్షిణలు చేసి, సత్యనారాయణ స్వామికి పంచభోగ నైవేద్యాలు సమర్పించారు. అనంతరం చెట్టు కింద భోజన కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు ప్రసాద విందు వడ్డించారు.
ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళా భక్తులు మాట్లాడుతూ క్షీరాబ్ది ద్వాదశి రోజున ఉసిరి చెట్టుకు పూజ చేయడం అత్యంత పవిత్రమైన ఆచారమని, ఇది శ్రీమహావిష్ణువుకు ఎంతో ప్రీతికరమైనదని తెలిపారు. ఉసిరి చెట్టును ధాత్రి చెట్టు అని పిలుస్తారని, పురాణాల ప్రకారం ఈ చెట్టు రూపంలోనే విష్ణువు నివసిస్తాడని, ఈ రోజు ఆయనకు పూజలు చేయడం వలన పాప విమోచనం కలుగుతుందని చెప్పారు. కార్తీకమాసంలో దీపారాధన, వ్రతాలు, ఉసిరి పూజ వంటి ఆచారాలు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంచుతాయని, ధార్మిక విలువలను మరింత బలపరుస్తాయని తెలిపారు. క్షీరాబ్ది ద్వాదశి రోజున సత్యనారాయణ స్వామిని ఉసిరి చెట్టు కింద ఆరాధించడం వలన కుటుంబ సుఖశాంతులు, ఐశ్వర్యం చేకూరుతాయని వారు పేర్కొన్నారు.
భక్తిపూర్ణంగా జరిగిన ఈ పూజా కార్యక్రమంలో వేదపారాయణాలు, హరినామ సంకీర్తనలు ప్రతిధ్వనించాయి. ఉసిరి చెట్టు కింద వెలిగిన దీపాలతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక కాంతితో మెరిసిపోయింది. పూజా కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షురాలు సునీత లక్ష్మి, జయశ్రీ, కృష్ణం మాధవి, శశికళ, సంగీతలక్ష్మి, భాగ్య రేఖ, భాను, రాధా, శ్రీవల్లి, వాసవి, హరిణి, వంకదార భారతి, సుకన్య, శకుంతల, లక్ష్మీ తదితర మహిళలామూర్తులు పాల్గొన్నారు.



ఉసిరి చెట్టుకు పూజలు చేస్తున్న భక్తులు

# కదిరిలో 30మందిపై రౌడీషీట్లు

## పాత నేరస్థులపై పోలీసుల కఠిన నిఘా సీఐ నారాయణరెడ్డి ..

**కదిరి, నవంబర్ 2:**
హత్య, హత్యాయత్నం, గంజాయి అమ్మకాలు వంటి తీవ్ర నేరాలకు పాల్పడుతున్న పాత నేరస్థులపై కదిరి టౌన్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి సూచనల మేరకు 30మందిపై రౌడీషీట్లు నమోదు చేసినట్లు కదిరి టౌన్ సీఐ నారాయణరెడ్డి తెలిపారు. గతంలో హత్య, హత్యాయత్నం, గంజాయి అమ్మకాలు వంటి కేసుల్లో జైలుశిక్ష అనుభవించినా, ప్రవర్తనలో మార్పు రాకుండా మళ్లీ అదే రకమైన నేరాలకు పాల్పడుతున్న వారిపై రౌడీషీట్లు తెరిచామని తెలిపారు. కదిరిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా గతంలో ఓపెన్ చేసిన కొంతమంది రౌడీషీట్లను, వారి సత్ప్రవర్తనను పరిశీలించి రౌడీ షీట్ల నుండి తొలగించే నిర్ణయం తీసుకున్నట్లు సీఐ తెలిపారు. అయినప్పటికీ వారిపైన పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తారని తెలిపారు. తీవ్రమైన నేరాలకు పాల్పడి కదిరిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న ముగ్గురిపై %ూణ% చట్టం (ప్రీవెంటివ్ డిటెన్షన్) ప్రకారం చర్యలు తీసుకోవడానికి జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపినట్లు సీఐ నారాయణరెడ్డి వివరించారు.



దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జడ్పీటీసీ అనంతరాజు

# మహాలక్ష్మి దేవాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న జడ్పీటీసీ అనంతరాజు

**రొళ్ల, నవంబర్ 2 :**
గుడిబండ మండలం కురుబరహల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మహాలక్ష్మి దేవాలయం ప్రారంభ మహోత్సవంలో రొళ్ళ జెడ్పీటీసీ అనంతరాజు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందారు. ఈసందర్భంగా గ్రామస్థులు జడ్పీటీసీ అనంతరాజు ని శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శాసనమండలి ఫ్లోర్ లీడర్‌గా సోము వీర్రాజు ఎంపిక

**అమరావతి. నవంబర్ 2 :**
శాసనమండలి ఫ్లోర్ లీడర్‌గా ఎన్నికైన సోము వీర్రాజును జాతీయ సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్ జీ, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియాఖానం, ఎమ్మెల్సీ పోతుల సునీత ఘనంగా సన్మానించారు.



ఎన్ఎస్ఎస్ విద్యారివీ విద్యార్థులతో పీవో సుప్రియ. సమావేశంలో మాట్లాడుతున్న అధ్యాపకులు

# ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**అమరాపురం, నవంబర్ 2:**
హిందూపురం శ్రీ బాలాజీ విద్యా విహార్ ఇంటర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ముగిసింది. అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు సూగూరు ప్రాంతంలో నిర్వహించిన 7 రోజుల ప్రత్యేక శిబిరం ఆదివారం ముగిసింది. వలంటీర్లు సమాజసేవలో చురుగ్గా పాల్గొని ఎన్నో కార్యక్రమాలలో విజయం వంతంగా నిర్వహించారు. ఎన్.ఎస్.ఎస్.ఓ సుప్రియ ఏడు రోజుల శిబిరంలో జరిగిన కార్యక్రమాలపై సమగ్ర నివేదిక సమర్పించారు. ఈ శిబిరంలో గ్రామ పరిశుభ్రత, స్వచ్ఛభారత్, మొక్కలు నాటడం, విద్య, ప్లాస్టిక్ నిషేధం, నిరుద్యోగ సమస్య, శ్రమదానం వంటి అంశాలపై గ్రామాలలో అవగాహన కల్పించారు. శ్రీ బాలాజీ విద్యా విహార్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వీరభద్రప్ప ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిన్సిపాల్ డాక్టర్ ఏ. వీరభద్రప్ప మాట్లాడుతూ నాయకత్వం లక్షణాలు సేవా గుణాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువు తోపాటు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం అభినందనీయమని ప్రశంసించారు, వలంటీర్లు శిబిరంలో తమ అనుభవాలను, జ్ఞాపకాలను పంచుకున్నారు, అధ్యాపకులు గ్రామ పెద్దలు, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఎన్ ఎస్ ఎస్ పి. ఓ. సుప్రియ మాట్లాడుతూ తమకు సహకరించిన గ్రామ పెద్దలకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.



మాట్లాడుతున్న శ్రీ బాలాజీ విద్యా విహార్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.వీరభద్రప్ప



సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు మహేష్.సమావేశానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు

# శాన్వి పాఠశాలలో సరికొత్త విధానంలో ప్రోగ్రెస్ కార్డులు

## విద్యార్థుల తల్లిదండ్రుల హర్షం.. నూతన టెక్నాలజీతో డిజిటల్ తరగతులు నిర్వహణ.. పాఠశాల డైరెక్టర్ చిత్తయ్య .. కరెస్పాండంట్ పి. రూప..

**రొళ్ల, నవంబర్ 2:**
శాన్వి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సరికొత్త విధానంలో ప్రోగ్రెస్ కార్డులు రూపకల్పన చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసారు. ప్రతి తరగతి లోను నూతన టెక్నాలజీ అనుసంధానంతో డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్ చిత్తయ్య కరెస్పాండంట్ పి. రూప వెల్లడించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని వారి చదువులకు తల్లిదండ్రులు తోడ్పాటునందించాలన్నారు. స్థానిక శాన్వి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం తల్లిదండ్రులతో (పేరెంట్స్ మీటింగ్ )సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలను ఈ సంవత్సరమే ప్రారంభించిన పాఠశాల యాజమాన్యంపై నమ్మకం ఉంచి ఎక్కువ స్థాయిలో విద్యార్థులను పాఠశాలలో చేర్పించడం పట్ల తాము విద్యార్థులకు నూతన టెక్నాలజీని ఉపయోగించి బోధనను అందిస్తున్నామని తెలిపారు. పాఠశాల నిర్వహణలో విద్యార్థుల తల్లిదండ్రులు సలహాలు సూచనలు అందిస్తే తాము మీరందించిన అమూల్యమైన సలహాల మేరకు పాఠశాల అభివృద్ధి పరచడానికి సాయశక్తుల కృషి చేస్తామన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాల ప్రారంభం నుంచి నిర్వహించిన టెస్ట్ లు పరీక్షలకు సంబంధించిన పేపర్ లను ఫైల్ గా ఏర్పాటు చేసి ప్రోగ్రెస్ కార్డులను సరికొత్త విధానంలో రూపొందించమని వాటిని పరిశీలించి పిల్లలు యొక్క ప్రతిభ ను గుర్తించాలన్నారు. ఈకార్యక్రమంలో పరిపాలన అధికారి నాగరాజు ప్రధానోపాధ్యాయులు మహేష్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులు రాసిన పరీక్ష పేపర్లను పరిశీలిస్తున్న తల్లిదండ్రులు సరికొత్త విధానంతో రూపొందించిన పరీక్ష పేపర్ ఫైల్స్



మహేంద్ర టైల్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు.
శ్రీ సత్యనారాయణ స్వామికి పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

# మహేంద్ర టైల్స్ షోరూం ప్రారంభం

## పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి..

**అమరాపురం, నవంబర్ 2 :**
అమరాపురంలో ఇందిరమ్మ కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన మహేంద్ర గ్రానైట్స్ టైల్స్ గ్యాలరీని ఆదివారం మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ప్రారంభించారు. శ్రీ సత్యనారాయణ స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గుజరాత్ టైల్స్ మ్యానుఫ్యాక్చరర్ జగదీష్ బాయ్, అప్పాజీ రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేంద్ర గ్రానైట్స్ టైల్స్ యజమాని నాగభూషణ్ కుటుంబ సభ్యులు విచ్చేసిన ప్రముఖులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, జెడ్పిటిసి నరసింహామూర్తి, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, క్లస్టర్ కన్వీనర్ మంజు తారక్, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, మండల క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, చెన్నప్ప, నాయకులు మారుతి ప్రసాద్,దాదా పీర్,యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు అను స్టూడియో హనుమంతు, మార్కెట్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, దేవగానపల్లి మంజు యాదవ్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ , చెరువు సంఘం అధ్యక్షుడు గురు సిద్ధప్ప, సప్లయర్స్ రఘు, మాజీ ఎంపిటిసి లింగరాజు, మల్లికార్జున, మాజీ డీలర్ శ్రీనివాస్, శివలింగప్ప, తదితరులు పాల్గొన్నారు.



మహేంద్ర టైల్స్ యజమాని నాగభూషణ్, క్లస్టర్ కన్వీనర్ మంజు తారక్



మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి స్వాగతం పలుకుతున్న మహేంద్ర టైల్స్ యజమాని నాగభూషణ్.
ముఖ్య అతిథులు, ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి దేశం పార్టీ నాయకులకు శాలువాలు పూలమాలతో సన్మానం చేస్తున్న



వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. టిడిపి నాయకులను సన్మానించిన ఆలయ అర్చకులు

# శుభకార్యాల్లో పాల్గొన్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల

**రొళ్ల, నవంబర్ 2 :**
మండలంలోని జిజి హట్టి గ్రామంలో ఆదివారం జరిగిన వివాహ కార్యక్రమంలో టిడిపి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. అదే విధంగా నూతనంగా నిర్మించిన చిత్రలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.గుడిబండ మండలం పాళారం గొల్లహట్టిలో నూతన శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒకలిగకార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి,రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ విఎం పాండురంగప్ప,ఏపీ ఐ ఐ సి డైరెక్టర్ రామక్రిష్ణ,మండల కన్వీనర్లు జి కె ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,మాజీ జడ్పీటీసీ సన్నతిమ్మప్ప,మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్,మాజీ క్లస్టర్ ఇన్చార్జ్ భరత్, మండల బిసి సెల్ అధ్యక్షులు నాగరాజు,వైస్ సర్పంచ్ రాజు, యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్,పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర, నాయకులు బోరెవెల్ రంగనాథ్,డీలర్ సన్నామారప్ప,అన్ని అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.



చిత్రలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

## డైవర్షన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ సీఎం చంద్రబాబు

### వైసీపీ విద్యార్థి విభాగం నేత మహబూబ్ ..

పెద్దకడబూరు, నవంబర్ 2 :
డైవర్షన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్ ముఖ్యమంత్రి చంద్రబాబు అని వైసీపీ విద్యార్థి విభాగం తాలూకా అధ్యక్షులు దయ్యాల మహబూబ్ స్పష్టం చేశారు. ఆదివారం పెద్దకడబూరులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తప్పిదంతో శ్రీకాకుళం జిల్లా కాశిబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు చనిపోతే కాశీబుగ్గలో జరిగిన ఘటనపై ప్రజల దృష్టి మళ్లించేందుకు మాజీ మంత్రి జోగి రమేష్ ను అక్రమంగా అరెస్టు చేసి మరోసారి డైవర్షన్ పాలిటిక్స్ తెర తీశారన్నారు. పోలీసులు అక్రమ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ ను అరెస్ట్ చేయడం అన్యాయమని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో ఆలయాల తొక్కిసలాటలో దాదాపుగా 23 మందికి పైగా మృతి చెందితే ఆలయాల్లో ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. కూటమి నాయకులు యధేచ్ఛగా అక్రమంగా మద్యం తయారు చేసి రాష్ట్ర నలుమూలల్లో విచ్చలవిడిగా విక్రయిస్తూ ఉంటే దాని గురించి ప్రశ్నించిన మాజీ మంత్రి జోగి రమేష్ ను అక్రమ మద్యం కేసులో అక్రమంగా అరెస్ట్ చేయడం విడ్డూరమన్నారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే సరైన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు.


మాట్లాడుతున్న వైసీపీ విద్యార్థి విభాగం తాలూకా అధ్యక్షులు దయ్యాల మహబూబ్

## భక్తులు దేవాలయాలు, నదీ తీర ప్రాంతాల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ..

ఆదోని, నవంబర్ 2:
కార్తీక మాసం పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని మహిళలు దేవాలయాలలో దీపాలు వెలిగించి ఆ కార్తీక దీపాలను నదులలో , కెసి కెనాల్‌లలో వదిలే సమయంలో, నదీ తీర ప్రాంతాల దగ్గర స్నానాలు ఆచరించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. కార్తీక పుణ్య స్నానాలు ఆచరించడానికి వెళ్ళే భక్తులు తమ వెంట చిన్న పిల్లలను తీసుకొని వెళ్లినట్లయితే జాగ్రత్తలు పాటించాలన్నారు. ఓర్వకల్, శ్రీ కాల్వబుగ్గ రామేశ్వర శివాలయం , శ్రీ బ్రహ్మగుండేశ్వరం శివాలయం , నందవరం పియస్ పరిధిలోని గురజాల గ్రామ శివాలయాలలో భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు పోలీసుల సూచనలు పాటిస్తూ క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. పోలీసులు సూచించే నిబంధనలు భక్తుల రక్షణ, భద్రత కొరకేనని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.


మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ విక్రం పాటిల్

## టీడీపీ నేత చెన్నకేశవ గౌడ్ వైసీపీలో చేరిక

పెద్దకడబూరు, నవంబర్ 2 :
పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు చెన్నకేశవ గౌడ్ ఆదివారం ఎమ్మిగనూరులోని బీమా నిలయంలో వైసీపీలో చేరారు. వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి టీడీపీ నేత చెన్నకేశవ గౌడ్ కు వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీలో చేరిన చెన్నకేశవ గౌడ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో టీడీపీ విజయానికి సైనికుల్లా పని చేశానని, అయితే టీడీపీలో తనకు న్యాయం జరుగలేదన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి వెంబడి తన కుటుంబం నడుస్తుందని స్పష్టం చేశారు. 2029లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సీఎంను చేసుకొనేందుకు సైనికుల్లా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పరమేష్, గోవిందు పాల్గొన్నారు.


వైసీపీలో చేరిన టీడీపీ నేత చెన్నకేశవగౌడ్

## ఆదోని జిల్లా కోసం పోరాటం

ఆదోని, నవంబర్ 2:
ఆదోని జిల్లా కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ స్పష్టం చేశారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రకాష్ జైన్ మాట్లాడుతూ ఆదోని ని ఎప్పుడో జిల్లా చేయవలసి ఉందని అయితే కొంతమంది అడ్డుపడుతున్నారని ఆయన విమర్శించారు. గతంలో కూడా వీరే ఆదోని అభివృద్ధికి అడ్డుకట్ట వేశారని ప్రజల్లో ఇప్పటికీ వారి పైన విమర్శలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ఆదోని పైన వారికి ఎందుకు కోపం ఉందో తమకు కూడా అర్థం కావడం లేదని అన్నారు. ఆదోని ప్రాంతం నుండి ఎదిగిన వారు ఇలా ఆదోని అభివృద్ధికి అడ్డుపడటం కాకుండా జిల్లా కాకుండా ముఖ్యమంత్రి పై ఒత్తిడి చేస్తున్నారని ఆయన విమర్శించారు. అలాంటి వాళ్ళ ఆటలు సాగవని ఆదోని జిల్లా కోసం త్వరలో ఆదోని బంద్ నిర్వహిస్తామని ప్రకాశ్ జైన్ స్పష్టం చేశారు. అలాంటి వారి ప్రజలకు తెలియజేస్తామని వారిని ప్రజాక్షేత్రం నుండి వెలివేసి తీరుతామని హెచ్చరించారు. ఎన్ని అడ్డంకులు కల్పించిన జిల్లా పోరాటం ఆగదని ఆయన విమర్శించారు. జిల్లా సాధన సమితి కన్వీనర్ నూర్ అహ్మద్, బీఎస్పీ నాయకులు శాంతి రాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా సాధన నాయకులు

## శభాష్ శ్యామ్ శ్రీనిత్ రెడ్డి

### అమరావతిలో జరగబోయే మాక్ అసెంబ్లీకి ఎంపికైన శ్రీనిత్ రెడ్డి

అనంతపురం రూరల్, నవంబర్ 2:
అమరావతిలో జరగబోయే మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థి శ్యామ్ శ్రీనిత్ రెడ్డిని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అభినందించారు. రాప్తాడు మండలంలోని ఆదర్శ పాఠశాలలో భారత రాజ్యాంగం" అంశంపై రాప్తాడు నియోజకవర్గ స్థాయిలో వకృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ఆరు మండలాల విద్యార్థులు పాల్గొనగా.. ప్రతిభ చూపిన ఆరుగురు విద్యార్థులకు తిరిగి క్విజ్ పోటీలు నిర్వహించారు.

## పీపీపీ విధానంతో పేదలకు

# వైద్య విద్యను దూరం చేసే కుట్ర

### వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి ఈరన్న..

పెద్దకడబూరు, నవంబర్ 2 :
పీపీపీ విధానంతో పేదలకు వైద్య విద్యను, ఉచిత వైద్యాన్ని దూరం చేసే కుట్రలను కూటమి ప్రభుత్వం చేస్తోందని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి ఈరన్న స్పష్టం చేశారు. ఆదివారం పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం, హెచ్ మురవణి గ్రామాలలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండల సభ్యులు పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణను నిరసిస్తూ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి ఈరన్న, వైసీపీ నాయకులు తలారి పరమేష్ మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను తెచ్చి 7 మెడికల్ కళాశాలలను పూర్తి చేశారని, మిగిలిన 10 కళాశాలల నిర్మాణం వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడానికి పీపీపీ విధానాన్ని తెచ్చిందన్నారు. మెడికల్ కళాశాలలను ఎక్కడ పూర్తి చేస్తే వైఎస్ జగన్ కు ఎక్కడ మంచి పేరు వస్తుందోనని సీఎం చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, హెచ్. మురవణి గోవిందు, పూజారి రాఘవేంద్ర, పూజారి రఘువీర, జయకృష్ణ, కోతి బాలకృష్ణ, గొల్ల తిక్కస్వామి, యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.


కోటి సంతకాల సేకరణలో మాట్లాడుతున్న వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి ఈరన్న


హనుమాపురంలో కోటి సంతకాలు సేకరిస్తున్న వైకాపా నేతలు


హెచ్ మురవణిలో పీపీపీ విధానాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## నామాల గుండు ఇక కనిపించదా!

### తలుపుల మండలాన్ని గడగడలాడించిన నామాల సింగడు.. నామాల సింగని నృత్య రూపకం.. దొంగపై నృత్య రూపకం పదర్శన.. ఎన్ హెచ్ విస్తరణలో తొలగించనున్న అధికారులు..

అది 1860 ప్రాంతం. రాజ్యాలు కూలిపోయి బ్రిటిష్ అధికారం బలపడింది. కొండలపై ఉన్న కోటలు నిర్మానుష్యమై అడవుల్లో కలిసిపోయాయి. అలాంటి అడవులే కొంతమంది దొంగలకు ఆశ్రయాలుగా మారాయి. ముదిగుబ్బ – తలుపుల – పులివెందుల మధ్యలో ఉన్న ఆ అడవి రాత్రి మాత్రమే కాదు, పగలూ భయంతో వణికేది. కారణం ఆ ప్రాంతంలో సింగడు అనే దొంగ చెలరేగడం. అతను పాడుబడిన కోటను కేంద్రంగా చేసుకొని చుట్టుపక్కల గ్రామాల్లో దోపిడీలు చేసేవాడు. ప్రతి దోపిడీ తర్వాత కోనేటి వద్ద ఉన్న పెద్ద గుండు రాయిపై తన "నామాలు" గీసేవాడు. అందుకే ఆ ప్రదేశం "నామాలగుండు," అతను "నామాల సింగడు" అని ప్రసిద్ధి చెందాడు. పులివెందుల సంతకెళ్లి వస్తున్న బాటసారులను అడ్డగించి వారిని దోచుకుని, బట్టలు విప్పించి కోలాటం ఆడించేవాడు. ఆ పేరు వినగానే ప్రజలు, పోలీసులు కూడా వణికేవారు. చివరకు పోలీసులు వ్యూహపూర్వకంగా ఒక పోలీసును సింగడి దళంలో చేర్చి, అతనికి మద్యం తాగించి మత్తులో ఉన్న సమయంలో కదిరి పోలీసులు మాటు వేసి సింగడిని పట్టుకొని ఆ దొంగను అలా కదిరి ఎమ్మార్వో కార్యాలయంలో బంధించారు. సింగడు పట్టుబడ్డాడన్న వార్త వ్యాపించగానే తలుపుల మండలంలోని ప్రజలు తండోపతండాలుగా వచ్చి అతన్ని చూశారు. సింగడు తనను చూసి నవ్వుతున్న జనాన్ని చూసి కోపంతో పళ్లు నూరుతూ, పోలీసుల చెరలో తీవ్ర ప్రతిఘటన చూపించాడు. అతని ఆవేశం, హావభావాల ఆధారంగా స్థానికులు ఒక ప్రత్యేక నృత్య రూపకాన్ని ఆవిష్కరించారు. ముఖ్యంగా, అతని చేతిలో దెబ్బతిన్న వారు ు అతనిచేత నగ్నంగా కోలాటం ఆడిన ప్రజలు ఆ అవమానాన్ని కళారూపంగా మార్చారు. దానికే "నామాల సింగని నృత్యం" అని పేరు. ఈ నృత్యంలో ఒక వ్యక్తి చేతులు, కాళ్లకు బేడీలు వేసుకుని, భుజాలకు తాళ్లు కట్టి, తలకు వేపమండలు, ముఖానికి ఎర్ర బొట్టు పెట్టుకుని, చేతిలో రెండు కత్తులు పట్టుకుని దప్పుల మోతకు అనుగుణంగా నృత్యం చేస్తాడు. గ్రామ జాతరల్లో, పీర్ల పండుగల్లో ఈ నృత్యం ఇప్పటికీ ప్రదర్శించబడుతోంది. ప్రపంచంలో ఒక దొంగ పేరుతో ఏర్పడిన ఏకైక నృత్య రూపకం ఇదే.

కదిరి –పులివెందుల మధ్యలో ఉన్నఈ నామాల గుండు మీదనే సింగడు అనే దొంగ నామాలు గీశాడు. అయితే కొన్ని రోజుల్లో ఈ గుండు కనుమరుగుకానుంది. ఎన్ హెచ్ పనులు వల్ల రోడ్డు విస్తరణలో అధికారులు దీన్ని తొలగించనున్నారు.


కదిరి –పులివెందుల మధ్యలో ఉన్న నామాల గుండు


– పగిడిపల్లి రాజకుమార్,
సీనియర్ జర్నలిస్టు,
తలుపుల.

## రిటైర్డ్ టీచర్ శివకుమార్‌కు ఘన సన్మానం

గుత్తి, నవంబర్ 2:
పట్టణంలోని సునామా జక్కనిమాత ఆలయంలో జరిగిన రిటైర్డ్ టీచర్ శివకుమార్ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. గుత్తి మండల పరిధిలోని ఇస్సురాళ్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పనిచేసే శివకుమార్ గత నెల 31న ఉద్యోగ విరమణ చేశారు. ఆదివారం నాడు స్థానిక జపనీమాత ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను పలువురు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ఆయనను ఆయన సతీమణిని దృశ్యాలు వాళ్ళు పూలదండలు కప్పి ఘనంగా సత్కరించారు. శివకుమార్ వీధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఎంతో మంది పిల్లలను ఉన్నతులుగా తయారు చేయడంలో చిత్తశుద్ధితో పనిచేశాడు అన్నారు. ఆయన సేవలు అందరు గుర్తుంచుకోవాలని నన్ను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు తమ విధులు కొనసాగించాలని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు పిలుపునిచ్చారు.



రిటైర్డ్ టీచర్ శివకుమార్ అభినందన సభలో పాల్గొన్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు ,ఉపాధ్యాయులు



తులసీమాతను అలంకరించిన దృశ్యం

## భక్తిశ్రద్ధలతో తులసీ పూజలు

ఆదోని, నవంబర్ 2:
కార్తీక మాసం ఆదివారం ద్వాదశి కావడంతో ప్రతి ఇంటా కూడా తులసి పూజలు మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఆదోని డివిజన్లోని ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో ఉన్న అన్ని ప్రాంతాల్లో తులసి పూజ మాతా కార్యక్రమాన్ని ప్రజలు కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. తులసి మాతను రంగురంగుల దీపాలతో అలంకరించి అమ్మవారికి చీరసారే సమర్పించి కార్తిక దీపాలను వెలిగించి పూజలు చేయడం జరుగుతుంది. పూజల అనంతరం ముత్తైదువులకు వాయనం అందజేస్తున్నారు . ఎటు చూసినా తులసి పూజ కార్యక్రమాలు నిర్వహించడం కార్తీక మాసంలో ఎంతో విశిష్టత సంతరించుకుంది. కార్తీక మాసంలో ద్వాదశి దినాన్ని పురస్కరించుకొని తులసి పూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.

## తుంగభద్ర నదిలో ఈతకు వెళ్లి యువకుని మృతి

ఆదోని, నవంబర్ 2:
మంత్రాలయం నియోజకవర్గంలోని తుంగభద్ర గ్రామంలో వీరేంద్ర (25) గ్రామ సమీపంలో ఉన్న తుంగభద్ర నదిలో ఆదివారం ఉదయం ఈతకోసం వెళ్లి నీటి ఉధృతిలో కొట్టుకుపోయాడు. నీరు ఎక్కువగా ఉండడంతో నదిలో పడిన యువకుడు బయటికి రాలేకపోయాడు. ఇది గమనించిన గ్రామ ప్రజల వెంటనే నదిలోకి దూకి వీరేంద్రను బయటికి తీశారు. కానీ అప్పటికే వీరేంద్ర మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబంలో విషాదఛాయలనుకున్నాయి. తమ బిడ్డ ఈతకు వెళ్లి చనిపోవడంతో కుటుంబ సభ్యుల రోదనలతో నిండిపోయింది. మాధవరం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


ఈతకు వెళ్లి మృతి చెందిన వీరేంద్ర

## మొంథా బాధిత చేనేతలకు భరోసా

### మంత్రి సవిత..

అమరావతి, నవంబర్ 2:
మొంథా తుఫాన్ తో నష్టపోయిన చేనేత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. నీటి మునిగి తడిచిపోయిన నూలు, రంగులు, రసాయనాలకు రూ.5 వేల చొప్పున నష్టపరిహారం అందజేస్తున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. వర్షాల కారణంగా ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికుల కుటుంబాలకు 50 కేజీల బియ్యం, లీటర్ పామాయిల్, కందిపప్పు, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, పంచదార కేజీ చొప్పున్న నిత్యావసరాలు అందజేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. మత్స్యకారులకు, చేనేతలకు మాత్రమే 50 కేజీల చొప్పున బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల మొంథా తుఫాన్ రాష్ట్రంలో బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందేనన్నారు.

## మూడు జిల్లాల్లో 37 కరువు మండలాలు

తలుపుల, నవంబర్ 2:
రాష్ట్రంలోని 13 జిల్లాలలో మూడు జిల్లాలలో 37 మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించింది. సత్యసాయి జిల్లాలో 25 మండలాలు అన్నమయ్య జిల్లాలో 9 మండలాలు ప్రకాశం జిల్లాలో మండలాలలో కరువు పరిస్థితులు నెలకొన్నట్లు ప్రభుత్వం జీవో జారీ చేసింది. సత్య సాయి జిల్లాలోని 12 మండలాలలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నట్లు గుర్తించింది. ఆగలి, అమడ గురు ,హిందూపురం ,మడకశిర ముదిగుబ్బ , నంబులపూలకుంట ,తలుపుల ,తనకల్, గాండ్లపెంట, ఓడిసి, రామగిరి, రూళ్ళ మండలంలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అలాగే అమరాపురం, బత్తలపల్లి, బుక్కపట్నం ,ధర్మవరం, గుడిబండ ,కదిరి, కనగానపల్లి, కొత్తచెరువు, లేపాక్షి ,నల్లచెరువు ,నల్లమాడ, పుట్టపర్తి, సోమందేపల్లి, మండలాలు సాధారణ కరువు పరిస్థితులు నెలకొన్నట్లు పేర్కొన్నారు .ఇక ప్రకాశం జిల్లాలో కొండేపి ,జిరుగుమిల్లి, పొన్నలూరు మండలాలు కరువు మండలాలుగా ప్రకటించారు .అన్నమయ్య జిల్లాలో గాలివీడు ,లక్కిరెడ్డిపల్లి, రామాపురం, వీరబల్లి, వాల్మీకిపురం ,కు రు బల కోట, మదనపల్లి ,నిమ్మనపల్లి, రామసముద్రం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించారు.

# తంబళ్లపల్లె "దేశం"కు దిక్కెవరు!

## వైసీపీ కోవర్టులపై అధిష్టానం చూపు.. ఇద్దరు నేతల మధ్య ఆధిపత్య "పోరు" - కేడర్ బేజారు.. రాష్ట్రంలో అధికారం ఉన్నా నాయకత్వం లేని టీడీపీ.. స్థానికసంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ఇన్‌చార్జ్ ఎంపిక.. నియోజకవర్గంలో కొరవడిన నిఘా..

**మదనపల్లె, నవంబరు 2 :**
తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా నిలచిన తంబళ్లపల్లె నియోజకవర్గం ప్రస్తుతం బీటలు బారిందన్న ప్రచారం జోరందుకుంది. పెద్దిరెడ్డి కుటుంబానికి వరుస విజయాలు దక్కడంతో గత కొంతకాలంగా టీడీపీ పరాజయాన్ని చవి చూస్తోంది. అయితే అది చాలు అన్నట్లుగా తాజాగా నియోజకవర్గం ఇన్‌చార్జ్ విషయంలో జరిగిన మరో సంఘటన అధిష్టానాన్ని ఇరకాటంలోకి నెట్టింది. పెద్దిరెడ్డి కుటుంబంతో కలసి వ్యాపారాలు చేసుకుంటున్న దాసరపల్లి జయచంద్రారెడ్డికి గత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తంబళ్లపల్లె నియోజకవర్గం అభ్యర్థిగా అవకాశం ఇచ్చినప్పటికీ ఓటమిపాలు కావడంతో పాటు తాజాగా జయచంద్రారెడ్డి నకిలీ మద్యం కేసులో ఇరుక్కోవడంతో టీడీపీ ప్రతిష్ఠ దిగజారుతోందన్నది హాట్ టాపిక్‌గా మారింది. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో పార్టీని బలోపేతం చేస్తూ నియోజకవర్గంలో గ్రూపులు లేకుండా పెద్దిరెడ్డి కుటుంబం ఎదురొడ్డి నిలబడే సత్తావుండి, ప్రజలలో గుర్తింపు కలిగిన నాయకత్వం కోసం అధిష్టానం అన్వేషణ మొదలుపెట్టింది. తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలో ఇన్‌చార్జ్ పదవి కోసం ప్రముఖులు పోటీపడుతూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నారన్న వార్త హల్‌చల్ చేస్తోంది. తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి నాయకత్వం కరువైంది. నాయకత్వం కలిగిన నాయకులు నియోజకవర్గంలో లేకపోవడం, టీడీపీలోకి వలస వస్తున్న వారి కోసం అధిష్టానం ఎదురు చూస్తోందని తెలుస్తోంది. టీడీపీలో జయచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవుల మధ్య ఆధిపత్య పోరు కారణంగా కేడర్ సైతం బేజారు పడుతోంది.

### నాడు లేని పోటీ.. నేడు పోటాపోటీ..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తంబళ్లపల్లె నియోజకవర్గంలో ప్రత్యేక స్థానం ఉంది. నాడు తెలుగుదేశం పార్టీ అంటే లక్ష్మీదేవమ్మ, కుటుంబం. కాంగ్రెస్ పార్టీ అంటే కలిచర్ల ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ అంటే చల్లపల్లి నరసింహారెడ్డిల మధ్యే త్రిముఖ పోటీ ఉండేది. అయితే టీడీపీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా స్వల్ప మెజారిటీలతో విజయం సాధించేవారు. తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ అంటే లక్ష్మీదేవమ్మ కుటుంబానికే అభ్యర్థిత్వం ప్రాధాన్యత సంతరించుకునేది. కాంగ్రెస్ పార్టీలో కలిచర్ల ప్రభాకర్‌రెడ్డికే ప్రాధాన్యత ఉండేది. బీజేపీలో చల్లపల్లి నరసింహారెడ్డి పోటీ ఇస్తుండటం వలన టీడీపీ, కాంగ్రెస్ అభ్యర్థులకు పెద్ద మెజారిటీ ఉండేది కాదు. వైసీపీ ఏర్పడిన తర్వాత తెలుగుదేశం పార్టీలో ఒకసారి ఎమ్మెల్యేగా పనిచేసిన లక్ష్మీదేవమ్మ కుమారుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పలమనేరు ఎమ్మెల్యే కెళవాతి అమరనాధరెడ్డిలు ఒకేసారి వేర్వేరుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. 2014లో తంబళ్ళపల్లి వైసీపీ అభ్యర్థిగా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పోటీ చేసి టీడీపీ అభ్యర్థి శంకర్‌యాదవ్‌పై ఓటమిచెందారు. నాటి నుంచీ 2019 ఎన్నికల వరకు మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ కుటుంబం రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. దీంతో సిటింగ్ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్‌కే రెండవసారి 2019 ఎన్నికలలో అవకాశం ఇచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ ఎమ్మెల్యేగా శంకర్‌యాదవ్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో 2019లో ఓటమి చెందారు. ఇన్‌చార్జిగా కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడం, అంగళ్ళు ఘటనలో పుంగనూరు, మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాల టీడీపీ కార్యకర్తలపై కేసులు నమోదు కావడం, తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్ శంకర్‌యాదవ్‌పై కేసు పెట్టకపోవడంపై పార్టీ అధిష్టానం అనుమానించాల్సి వచ్చింది. నియోజకవర్గ కార్యకర్తలకు అందుబాటులో 2024 ఎన్నికలలో శంకర్‌యాదవ్‌కు కాదని, విదేశాలలో ఉంటున్న దాసరపల్లి జయచంద్రారెడ్డి పేరు టీడీపీ అభ్యర్థిగా ఖరారు చేసేశారు. ఎన్నికలలో ఓటమి చెందిన జయచంద్రారెడ్డి ఇన్‌చార్జ్‌గా కొనసాగుతూ వచ్చారు. ఇది జీర్ణించుకోలేని మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్.. వైసీపీ కోవర్టులపై అధిష్టానానికి ఫిర్యాదులు చేస్తూ వచ్చారు. అయితే అధిష్టానం పట్టించుకోక పోగా.. నకలీ మద్యం కుంభకోణం బయటపడటంతో ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డిని పార్టీ నుంచీ తాత్కాలికంగా ప్రక్కన చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్ అనుచరులు భారీగా బాణాసంచా కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. దీనిపై అధిష్టానం మాజీ ఎమ్మెల్యే శంకరయాదవ్‌ను పిలిపించి అక్షింతలు వేసినట్లు సమాచారం. దీంతో తంబళ్ళపల్లి టీడీపీ ఇన్‌చార్జ్ పదవికి నేడు వలసజీవుల నుంచీ పోటాపోటీ నెలకొంది.


నారాలోకేష్ పాదయాత్రలో పాల్గొన్న తెలుగుయువత అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు (ఫైల్‌ఫోటో)

### స్థానికసంస్థల ఎన్నికలలో పట్టుగల నాయకత్వం కోసమే..

తెలుగుదేశం పార్టీలో ఉంటూ పెద్దిరెడ్డి ఫ్యామిలీ కోవర్టులుగా పని చేసేవారికి చెక్ పెట్టాలని అధిష్టానం, రాష్ట్రమంత్రి లోకేష్ ఆలోచన. తంబళ్లపల్లెలో సవాలుగా మారిన పెద్దిరెడ్డి రాజకీయానికి చెక్ పెట్టేందుకు సమర్థత కలిగిన వ్యక్తికే ఇన్‌ఛార్జ్ ఇవ్వాలన్నది యువనేత నారాలోకేష్ ఆలోచన. అన్నమయ్య జిల్లాలో అత్యంత నమ్మకస్తులుగా రాష్ట్రమంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబులపై ప్రత్యేకదృష్టి సారించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తంబళ్లపల్లెలో గెలుపే లక్ష్యంగా ఇన్‌ఛార్జ్ ఎంపిక నియామకం జరగనుంది. అధిష్టానం దృష్టిలో మాజీఎమ్మెల్యే శంకర్‌యాదవ్ పేరు ఉన్నప్పటికీ ఆధిపత్యం అడ్డుపడి అదుపు తప్పుతుందని అధిష్టానం అనుమానిస్తోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రాజకీయంలో లోపాయికారిగా కొనసాగే కోవర్టులను తప్పించడంలో అధికార తెలుగుదేశం పార్టీకి తలనొప్పిగా మారింది. నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ నియామకం కూడా సవాలుగా మారిందనే చెప్పాలి. మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్‌ను కాదని జయచంద్రారెడ్డికి అభ్యర్థిగా ఎంపిక చేయడం, ప్రత్యర్థి పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి 10వేల ఓట్లకు పైగా విజయం సాధించారు. నాటి నుంచి జయచంద్రారెడ్డిపై స్థానికంగా కొంతమంది కార్యకర్తలలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. జయచంద్రారెడ్డిని తప్పించాలని మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్ వర్గం బాహాటంగా విమర్శలు గుప్పిస్తు వచ్చారు. ఈ నేపథ్యంలో సంచలనం రేపిన ములకలచెరువు నకిలీ మద్యం తయారీ వ్యవహారంలో జయచంద్రారెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. వేటు వేయడంతో ఈ వ్యవహారం మొత్తం అధికార పార్టీకి చెందిన బడా నాయకుల చేతుల్లో నడుస్తోందనే ప్రచారం సాగింది. దీనిపై సీఎం చంద్రబాబు సీరియస్ కావడం, ఇన్‌చార్జి జయచంద్రారెడ్డిని తొలగించారు. దీంతో అధికార పార్టీకి ఇన్‌చార్జ్ పదవి ఖాళీ అయింది.

### కొత్త ఇన్‌ఛార్జ్ నియామకం తథ్యం..

ఏపిలో స్థానిక సంస్థల ఎన్నికలు జనవరిలో నిర్వహించడానికి కూటమి


అంగళ్ళులో చంద్రబాబుపై దాడిచేసిన వైసీపీ నాయకులపై ఎదురొడుతున్న శ్రీరామ్‌చినబాబును అరెస్టు చేస్తున్న పోలీసులు (ఫైల్‌ఫోటో)

ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. తంబళ్లపల్లె నియోజకవర్గంలో పార్టీ గెలుపుకోసం, కార్యకర్తలకు అండగా నిలబడే బలమైన నాయకుడి కోసం పార్టీ చూస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబులపై అదిష్టానం దృష్టిని సారించింది. మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాలలో బీసీ సామాజిక వర్గానికి చెందిన శ్రీరామ్ చినబాబు తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులుగా అందరికీ సుపరచితుడు. గత వైసీపీ పాలనలో రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గం పర్యటించి యువతను చైతన్యం చేయడం, పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడ్డారు. గత ఎన్నికల సమయంలో మదనపల్లె అసెంబ్లీ టికెట్ ఆశించారు. అయితే ఇక్కడ మైనార్టీ కోటాలో షాజహాన్ భాషాకు అవకాశం కల్పించింది. అధిష్టాన నిర్ణయాన్ని అనుసరించి షాజహాన్ బాషా గెలుపు కోసం పనిచేశారు. తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడుగా పార్టీ సేవలు అందించిన శ్రీరామ్ చినబాబుకు సముచిత స్థానం కల్పించడానికి తంబళ్లపల్లె ఇన్‌ఛార్జిగా నియమించే అవకాశం మెండుగా ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌కు అత్యంత ప్రియమైన వ్యక్తిగా శ్రీరామ్ చినబాబుకు గుర్తింపు ఉంది. అన్నమయ్య జిల్లాలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మంత్రి లోకేష్ బాబుకు అత్యంత నమ్మకమైన వ్యక్తులుగా ప్రచారంలో ఉంది. మరోవైపు తంబళ్లపల్లె నియోజకవర్గంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీకి శ్రేణులకు అండగా నిలవడమే కాకుండా పెద్దిరెడ్డి రాజకీయానికి ఎదురొడ్డే ధైర్యసాహసాలు, నాయకత్వం కలిగిన శ్రీరామ్ చినబాబు ఇన్‌ఛార్జిగా ఇచ్చే యోచనలో పార్టీ అధిష్టానం పరిశీలిస్తోంది. తంబళ్లపల్లె నియోజకవర్గ నాయకులతో శ్రీరామ్ చినబాబుకు మంచి సత్సంబంధాలు కలిగి వున్నాయి. అందరినీ మెప్పించి, ఏకతాటిపైకి తీసుకొచ్చి పార్టీ బలోపేతం చేయగల సామర్థ్యం, కండబలం, ధనబలం కలిగిన శ్రీరామ్ చినబాబు అందరివాడుగా ముందుకు వెళ్ళగలరు. ఈ తరుణంలో తంబళ్లపల్లె నాయకులు, కార్యకర్తల కోసం శ్రీరామ్ చినబాబును ఇన్‌ఛార్జిగా నియమించే అవకాశం ఉంది. ఇప్పటికే తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఆరు మండలాల టీడీపీ కూటమి నాయకులు శ్రీరామ్‌చినబాబు నాయకత్వాన్నే కోరు కుంటున్నారు. పీటీఎం, బి.కొత్తకోట, పెద్దమండ్యం, ములకలచెరువు, కురబలకోట, తంబళ్లపల్లె మండలస్థాయి కూటమి నాయకుల ద్వారా ప్రజా సమస్యలకు శ్రీరామచినబాబు అండగా నిలుస్తున్నారు. ఇన్‌చార్జ్ ప్రకటిస్తే.. 2029 వరకు నియోజకవర్గం అభివృద్దికి కృషి చేస్తూ.. అందుబాటులో ఉంటారని.. ఇటు నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు, అటు అధిష్టాన నమ్మకం.

### తంబళ్లపల్లె "దేశం" ఇన్‌చార్జ్ రేసులో..

రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ తంబళ్లపల్లె నియోజకవర్గం స్థానికంగా ప్రతిపక్షంతో గడపాల్సిన గడ్డు పరిస్థితులు నెలకొన్నాయని సీనియర్ టీడీపీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇన్‌చార్జ్ రేసులో మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మీదేవమ్మ కుటుంబం, శంకర్‌యాదవ్, రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు వంటి ప్రముఖంగా వినపడుతోంది. అంతేకాకుండా ధనబలం, జనబలం లేకుండా, రాజకీయ అనుభవం లేని కొందరు.. నాయకత్వం (ఇన్‌చార్జ్) కోసం పోటాపోటీ పడుతున్నారు. ఇందులో స్థానికత, పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ.. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, గ్రూపు రాజకీయాలను దూరం చేసి, ఐక్యతగా కేడర్‌ను ముందుకు నడిపిస్తూ.. ఉండే నాయకత్వం కోసం అధిష్టానం యోచన చేస్తోంది. అయితే వీరిలో కొందరు పార్టీ కోసం కృషిచేసిన వారు కాగా, మరి కొందరు పదవులు రాలేదని పార్టీని నిర్లక్ష్యం చేసిన వారు కూడా ఉన్నారని సీనియర్


రాయలసీమ పర్యటనలో భాగంగా అంగళ్ళులో చంద్రబాబుపై వైసీపీ దాడులను ఎదుర్కొంటున్న శ్రీరామ్‌చినబాబు (ఫైల్‌ఫోటో)

నాయకులు అభిప్రాయ పడుతున్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని.. అధిష్టానం తంబళ్లపల్లె నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా ఎవరిని నియమిస్తారన్నది ఉత్కంఠంగా మారింది. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో కూటమి ప్రభుత్వ ఆదేశాలతో ఎవరిని తంబళ్లపల్లె దేశం ఇన్‌చార్జ్‌గా నియమిస్తుందో వేచి చూడాల్సిందే.

### వైసీపీ కోవర్టులపైనే అధిష్టానం చూపు..:

నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడి రాజకీయం చేయాలంటే కనీసం ప్రత్యక్షంగా రూ.25కోట్లు, పరోక్షంగా మరికొంత వ్యయం చేయాల్సి ఉంటుంది. ధనబలంతో పాటు నాయకత్వ వ్యక్తిత్వం, ప్రజాభిమానం, సమస్యలపై పోరాటం చేసే చాతుర్యం, రాజకీయాలను ఎదురొడ్డి నిలబడే నాయకత్వానికే ప్రాధాన్యత ఇస్తారు. అయితే తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ విషయంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం తప్పటడుగు వేస్తూనే వస్తోంది. పొరుగు రాష్ట్రం కర్నాటకలో వ్యాపారం చేస్తూ.. అక్కడే స్థిరపడిన శంకర్‌యాదవ్ 2009లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి చెందారు. 2014లో టీడీపీ నుంచీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి వైసీపీలో చేరడంతో, కాంగ్రెస్ పార్టీ నుంచీ శంకర్‌యాదవ్ టీడీపీలో చేరడంతో ఎమ్మెల్యేగా పోటీచేసి విజయం సాధించారు. ఎమ్మెల్యేగా ఐదేళ్ళు ప్రజలకు అందుబాటులో లేరనే ప్రచారం కూడా సాగింది. దీనిపై పలుమార్లు చంద్రబాబు మందలించినట్లు కూడా పార్టీలో చర్చించుకోవడం కొసమెరుపు. ఇదిలావుండగా 2019లో మరలా శంకర్‌యాదవ్‌కే టీడీపీ అభ్యర్థిగా అవకాశం వచ్చింది. ఓటమిచెందిన శంకర్‌యాదవ్ తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌చార్జ్‌గా ఉన్నప్పటికీ కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో లేకపోవడం, పార్టీ కార్యక్రమాలన్నీ ఆయా మండల పార్టీ అధ్యక్షులే నిర్వహించేవారు. అంతే కాకుండా ప్రతిపక్షంలో ఉన్న మాజీ సీఎం చంద్రబాబు ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా తంబళ్లపల్లె నియోజకవర్గం నుంచీ చిత్తూరు వరకు యాత్ర చేపట్టారు. ఈ క్రమంలో అంగళ్ళు వద్ద వైసీపీ నాయకులు, కార్యకర్తలు అడ్డుకోవడం పెద్ద గొడవలు జరిగి.. రాళ్ళు రువ్వుకొన్నారు. దీనిపై శంకర్‌యాదవ్ మినహా మిగిలిన నాయకులు కార్యకర్తలపై భారీస్థాయిలో కేసులు నమోదు చేశారు. దీంతో 2024 ఎన్నికలలో వైసీపీలో ఉన్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి టీడీపీలో వస్తారని ప్రచారం కొనసాగింది. అతను రాకపోవడంతో శంకర్‌యాదవ్‌ను కాదని మొరుసుకాపు నేతగా, విదేశీ వ్యాపారవేత్తగా అధినేత చంద్రబాబును ఒప్పించిన జయచంద్రారెడ్డి అభ్యర్థిత్వం ఖరారు చేసుకున్నారు. దీనిపై వైసీపీ కోవర్టు అంటూ శంకర్‌యాదవ్ అనుచరులు భారీస్థాయిలో విజయవాడలో పార్టీ కార్యాలయాన్ని చుట్టుముట్టారు. అయినా ఫలితం లేకపోగా.. జయచంద్రారెడ్డికే అవకాశం ఇచ్చారు. శంకర్‌యాదవ్ అనుచరులే జయచంద్రారెడ్డి ఓటమికి కారణం అంటూ జయచంద్రారెడ్డి అనుచరులు అధిష్టానానికి ఫిర్యాదులు చేశారు. శంకర్‌యాదవ్, దాసరపల్లి జయచంద్రారెడ్డి బెంగళూరులో వ్యాపారాలు చేసుకుంటూ స్థిరపడ్డారు. వ్యాపారంలో వారివురికి పెద్దిరెడ్డి కుటుంబం బాగా సహకరించేవారని తెలిసింది. కాంగ్రెస్ నుంచీ టీడీపీకి వచ్చేసిన శంకర్‌యాదవ్, వ్యాపారంలో పెద్దిరెడ్డి కుటుంబంతో కలుసుకునే వారని కూడా ప్రచారం కొనసాగింది. అంగళ్ళు ఘటనలో శంకర్‌యాదవ్‌పై ఒక్క కేసుకూడా నమోదు కాకపోవడం అందుకు నిదర్శనమని చెప్పుకోవడం గమనార్హం. ప్రస్తుతం ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి విషయంలో కూడా నకిలీ మద్యం కుంభకోణంలో బయటపడ్డారు. అయినప్పటికీ టీడీపీ అధిష్టానం వైసీపీ కోవర్టులకే మరోకసారి అవకాశం ఇస్తే.. తంబళ్లపల్లె టీడీపీ కనుమరుగు తథ్యం.. అంటూ సంకేతాలు ఉన్నాయి.

### తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌చార్జ్‌గా ఎవరొచ్చినా.. మా మాటకే చెల్లు...


చంద్రబాబును కలిసిన తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు

విదేశాలలో ఉంటూ మద్యం వ్యాపారంలో అనుభవం కలిగిన దాసరపల్లి జయచంద్రారెడ్డి వైసీపీ ప్రభుత్వం నుంచే నకిలీ మద్యం తయారీ కీలకపాత్ర పోషించేవారని పోలీసుల దర్యాప్తులో బట్టబయలు అయింది. టీడీపీ అభ్యర్థిగా 2024లో అనూహ్యంగా బరిలోకి దిగిన జయచంద్రారెడ్డి ఎన్నికలలో నిజమైన కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడం, ఎన్నికల ప్రచారంలో సైతం వైసీపీ నుంచీ వచ్చిన వారికే టీడీపీలో ప్రాధాన్యత ఇవ్వడంపై కార్యకర్తలు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం నేడు దిక్కులేని స్థితికి చేరుకుంది. తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీలో వైసీపీ కోవర్టులదే నేటికీ వారి ఆధిపత్యం కొనసాగుతోందని టీడీపీ నిజమైన కార్యకర్తలు మొర పెట్టుకుంటున్నా.. అధిష్టానం పట్టించుకోవడం లేదు. నాడు వైసీపీ పాలనలో చంద్రబాబు దిష్టిబొమ్మకు శవయాత్ర చేసిన వారే.. నేడు టీడీపీ నేతలుగా చలామణి అవుతున్నారు. పార్టీ ఇన్‌చార్జ్‌గా ఎవరు వచ్చినా.. మా మాట కాదని పార్టీని నడపలేరని బహిరంగంగా సవాల్ చేయడం గమనార్హం.

### తంబళ్లపల్లె "దేశం" ఇన్‌చార్జ్ బీసీలకే అవకాశం..

ఒకసారి ఎమ్మెల్యేగా, మరొసారి ఇన్‌చార్జ్‌గా అవకాశం లభించిన శంకర్‌యాదవ్.. అధిష్టానం దృష్టిలో నమ్మకం లేకపోయిందనే చెప్పవచ్చు. శంకర్‌యాదవ్ వర్సెస్ దాసరపల్లి జయచంద్రారెడ్డిల మధ్య కొనసాగిన ఆధిపత్య పోరులో కార్యకర్తలు రెండువర్గాలు కొనసాగుతూ.. ఉన్నారు. ఈనేపథ్యంలో ప్రస్తుతం శంకర్‌యాదవ్‌కి అవకాశం ఇస్తే.. నియోజవర్గంలో ఆధిపత్య పోరు మరింత బలపడుతుందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలావుండగా తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ నాయకత్వం బీసీలకే అవకాశం ఇవ్వాలన్నది అధిష్టానం ఓ నిర్ణయానికి వచ్చేసిందనే చెప్పవచ్చు. తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబును తంబళ్లపల్లె ఇన్‌చార్జ్‌గా పంపించి.. స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలన్న ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌చార్జ్‌గా వెళ్ళడానికి శ్రీరామచినబాబు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. అయితే 2029 ఎన్నికలలో మదనపల్లె టీడీపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని శ్రీరామ్‌చినబాబు కొరుతున్నట్లు సమాచారం.

### కష్టకాలంలో రాష్ట్ర పదవి..

తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడిగా మదనపల్లెకు చెందిన శ్రీరామ్‌చినబాబు రెండున్నర సంవత్సర కాలంగా కొనసాగారు. శ్రీకాకుళం నుంచీ చిత్తూరు జిల్లా వరకు అనేక పోరాటాలు చేస్తూ.. నారాలోకేష్ ప్రోత్సాహంతో.. యువతలో చైతన్యం తీసుకు రావడం, అనేక పర్యాయాలు అరెస్టులు కావడం, శ్రీరామ్‌చినబాబుపై అనేక కేసులు కూడా నమోదు అయ్యాయి. నారాలోకేష్ పాదయాత్ర అడుగడుగునా తెలుగుయువత సహకరించడం కొసమెరుపు. అయితే 2024 ఎన్నికలలో మదనపల్లె నియోజకవర్గానికి బీసీలకే అవకాశం ఇస్తారని ప్రచారం కూడా జరిగింది. తొగటవీర క్షత్రియుల కులానికి చెందిన శ్రీరామ్‌చినబాబు వ్యాపారంలో స్థిరపడే సమయంలో పార్టీ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ.. తన వ్యాపారం కుటుంబానికి వదిలేశారు. 2024లో మదనపల్లె అభ్యర్థిగా అవకాశం వస్తుందని ఆశపడి మైనారిటీకి ఇవ్వడంతో పార్టీ బలోపేతానికి కృషిచేశారు. తన చేనేతరంగ వ్యాపారం పొరుగు రాష్ట్రాలలో విస్తరింపచేసి సుమారు 250 కుటుంబాలకు జీవనోపాధి కల్పించారు. నాయకత్వ పట్టుకలిగిన శ్రీరామ్ చినబాబుకు అవకాశాలు మెండుగా ఉన్నట్లు.. నియోజకవర్గం టీడీపీలో చర్చించుకోవడం కొసమెరుపు. ఆ దిశగా అధిష్టానం యోచన చేస్తోందని తెలుస్తోంది.

### నియోజకవర్గంలో కొరవడిన "నిఘా" ..

రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో రాజకీయంగా, పాలనాపరంగా, క్షేత్రస్థాయి నుంచీ ఉన్నతస్థాయి అధికారుల విధుల నిర్వహణ, పరిపాలనపై నిఘా విభాగాల నుంచీ టీడీపీ, కూటమి ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి కుంటుంది. తంబళ్లపల్లె నియోజకవర్గం విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వ్యవహరిస్తుందో.? టీడీపీ, కూటమి ప్రభుత్వానికే తెలియాలి. గత అయిదేళ్ళ వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుతం ఏడాదిన్నర కూటమి ప్రభుత్వ పరిపాలన సాగుతోంది. నియోజకవర్గంలో నకిలీ మద్యం తయారీ కేంద్రంపై నిఘా విభాగం వైఫల్యం అయిందనే చెప్పవచ్చు. అయిదేళ్ళ అధికారంతో కదంతొక్కిన వైసీపీ నాయకులు కొందరు.. వారివారి అభివృద్ధి, వ్యాపారం కోసం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలోకి.. టీడీపీలో చేరకనే టీడీపీ నాయకులుగా కొంతమంది చలామణి అవుతుండటం.. నిజాయితీ కలిగిన టీడీపీ కార్యకర్తలు ఏమి చేయలేక, చేసుకోలేక నిస్సహాయ స్థితిలో మిన్నకుండి పోతున్నారు. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన నిజమైన కేడర్‌కు గుర్తింపు లేకపోయింది. ఇలాంటి విషయాలను నిఘా విభాగాలు గుర్తించినా.. అవి స్థానిక నాయకత్వ కనుసన్నలలోనే అణచివేయ బడుతోంది. తంబళ్లపల్లె నియోజకవర్గం నిఘా విభాగాలపై కూడా కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

---

## వైకాపా గ్రామ కమిటీలు ఏకగ్రీవం

**రామకుప్పం, నవంబర్ 2:**
మేజర్ గ్రామపంచాయతీ వైకాపా గ్రామ కమిటీలు ఆ పార్టీ నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం నిర్వహించిన గ్రామ కమిటీలు అధ్యక్షులుగా మనోహర్ రెడ్డి, కార్యదర్శిగా బాబు, యూత్ అధ్యక్షులుగా భరత్ కుమార్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ జయకుమార్ , పెద్ద తాండ అధ్యక్షులుగా సామీ నాయక్, కార్యదర్శిగా మురుగా నాయక్, యూత్ అధ్యక్షులుగా గుజ్జు నాయక్ ,సోషల్ మీడియా త్యాగరాజు నాయక్ లను ఎన్నుకున్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నితిన్ రెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు బాబు రెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, నేతలు బర్కతుల్లా, వంశి రెడ్డి, నారాయణస్వామి, పెనువేలు సింహ, యశ్వంత్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి, గణేష్, శంకర్ ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.


వైకాపా గ్రామ కమిటీ సభ్యులను సత్కరిస్తున్న నేతలు

## నిరుద్యోగులకు ఉపాధి కోసం పరిశ్రమలు ఏర్పాటు

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్..

**రామకుప్పం, నవంబర్ 2:**
సీఎం చంద్రబాబు నాయుడు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అహర్నిశల కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఆనిగానూరు ,బల్ల , విజలాపురం, ఉన్సిగానిపల్లి గ్రామపంచాయతీలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ బారిన నుంచి ప్రజలను కాపాడేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త ముందుండి పరిష్కరించాలన్నారు. పార్టీ కష్టాలలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తకు సంబంధిత స్థానం కల్పిస్తామన్నారు. కుప్పం అభివృద్ధికి సీఎం కుటుంబం వివిధ రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, టిడిపి మండల అధ్యక్ష మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి ,ఆంజనేయ రెడ్డి, కార్యదర్శి నరసింహులు, నేతలు రామ్మూర్తి, సీతాపతి, చలపతి ,చిన్న కృష్ణ, శ్రీనివాసులు రెడ్డి, గుర్రప్ప, వెంకట్రామే గౌడు, సత్యేంద్ర శేఖర్, గంట్లప్ప గౌడు, మహమ్మద్ రఫీ, జయశంకర్, విశ్వనాథ్, కామరాజ్ నాయక్, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటాచలం, కుమార్, సత్తి, శంకరాచలం, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

## రైతులకు సేవలు అందించడమే రెస్కో లక్ష్యం

**రామకుప్పం, నవంబర్ 2:**
స్థానిక రైతులకు విద్యుత్ సేవలందించడమే రెస్కో లక్షమని రాష్ట్ర నేత మునస్వామి రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఆనిగానూరు గ్రామంలో నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేశారు. నియోజకవర్గ స్థాయిలో పంట పొలాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులకు ఎప్పటికప్పుడు విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ముందుంటుందన్నారు. లో వోల్టేజ్ సమస్యలు లేకుండా గత టిడిపి ప్రభుత్వంలో ప్రతి రైతుకి పొలాల వద్ద ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష ,మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి,ఆంజనేయ రెడ్డి, కార్యదర్శి నరసింహులు, నేతలు రామ్మూర్తి ,శ్రీనివాసులు రెడ్డి, గుర్రప్ప, వెంకట్రామే గౌడు, గంట్లప్ప గౌడు, జయశంకర్, నాగభూషణం, గిరిదాసు,మహేంద్ర, శంకరాచలం, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసిన కూటమి నేతలు



వధువుకు విరాళం అందిస్తున్న టిడిపి నేతలు

## నవ వధువుకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం

### కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ నుండి పెళ్లికానుక అందజేత..

**ఉదయగిరి(వింజమూరు) నవంబర్ 2 :**
వింజమూరు మండలం బొమ్మరాజు చెరువు ఎస్సీ కాలనీలో ఆత్మకూరి కొండయ్య, లక్ష్మమ్మ దంపతుల కుమార్తె మాధవి వివాహం సందర్భంగా కాకర్ల ట్రస్ట్ తరపున శాసనసభ్యులు కాకర్ల సురేష్ పది వేల రూపాయలు పెళ్లి కానుకను స్థానిక నాయకుల చేతుల మీదుగా మాధవి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంలో స్థానిక నాయకులు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు ఎంఎల్ఏ కాకర్ల సురేష్ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తారని ఆయన చేస్తున్న సేవలు ప్రజల మనసులో నిలిచేలా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వింజమూరు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, నాయకులు ఎర్రగుంట రమణ రెడ్డి, దేవరపాటి వెంకటేశ్వర్లు, దేవరపాటి పెంచలయ్య, బక్క మాలకొండయ్య, ఆత్మకూరి ఆదినారాయణ,దేవరపాటి గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

### యువ నాయకులు మారినేని రామకృష్ణ

**ఉదయగిరి(వరికుంటపాడు) నవంబర్ 2:**
వరికుంటపాడు మండలంలోని రామపురంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నేతృత్వంలో నిర్వహించనున్న విపిఆర్ ఉచిత కంటి వైద్య శిబిరం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కొవ్వూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తదితరులు పాల్గొంటారని అన్నారు. వి పి ఆర్ ట్రస్టు ద్వారా ప్రజలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చేయించడం, అవసరమైన వారికి కంటి అద్దాలు, మందులు , ఉచితంగా ఆపరేషన్లు చేయించడం ఈ కార్యక్రమం పధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమాన్ని కేవలం పట్టణాలకే పరిమితం చేయకుండా, ప్రతి గ్రామంలో నిర్వచిస్తారు.



ఉదయగిరి నియోజకవర్గంలోని వరికుంటపాడు మండలంలోని రామపురంలో గ్రామ స్థాయి నుంచి లాంఛనంగా ప్రారంభించి విడతలవారీగా జిల్లాలోని అనేక ప్రాంతాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉచిత కంటి పరీక్షలు చేయడంతో పాటు, గుర్తించిన కంటి సమస్యలకు ఉచితంగా మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేస్తారన్నారు. ఉచితంగా కంటి ఆపరేషన్లు (ఉదాహరణకు, శుక్లాలు) చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి

## మమ్ముర౦గా వాహనాల తనిఖీ

**ముద్దనూరు, నవంబర్ 2 :**
గత రెండు రోజులు నుండి స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా సిఐ దస్తగిరి ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. అయితే ప్రభుత్వ ఆదేశానుసారం, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలోపితం చేయడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ ద్వారా చలానాలు కట్టుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి పేర్కొన్నారు. ప్రజల రక్షణ కోసం హెల్మెట్, వాహనాల అనుమతులు పత్రాలు, మద్యం సేవించకుండా వాహన శోధకులు వారి కుటుంబ సభ్యులు చేరుకోవాలని వాహన వినియోగ పత్రం, తప్పనిసరిగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనుమతుల రికార్డులతో ఉండాలని అన్నారు. అయితే ఎన్ని వాహనాలను పట్టుకున్నారు. ఎంత చలానా వచ్చిందనేది సమాచారం లేదు.

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధితురాలికి పరామర్శ

**అట్లూరు, నవంబర్ 2 :**
మండలంలోని ముత్తుకూరు గ్రామానికి చెందిన షేక్ షేక్షావల్లి సతీమణి కౌశల్ అనారోగ్యానికి గురై కడప రిమ్స్ ప్రభుత్వా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు పొన్నవోలు.సాంబశివారెడ్డి శనివారం రాత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా షేక్ కౌశల్ కు వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా షేక్ కౌశల్ కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అనంతరం షేక్ కౌశల్ భర్త షేక్ షేక్షావలి కివైద్య ఖర్చులకు 5000 సాయాన్ని అందజేశారు. అలాగే కొండూరు గ్రామం ఎస్సీ కాలనీ కి చెందిన రామ్మోహన్ షుగర్ వ్యాధితో కాలికి చెస్ర చికిత్స జరిగి కడప రిమ్స్ ఆసుపత్రిలోచికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని అట్లూరు మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోవిల్ల అమర్నాథ్ రెడ్డి రామ్మోహన్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



రామ్మోహన్ను పరామర్శిస్తున్న మాజీ ఎన్జీవో సంఘం

## మృత్యుంజయ స్వామికి రుద్రాభిషేకం

శ్రీ ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్తీక మాస వేడుకలలో సందర్భంగా ఉదయం 6 గంటలకు అనంతగిరి క్షేత్ర ఆలయ ప్రాంగణంలో మృత్యుంజయ స్వామికి రుద్రాభిషేకం విశేష పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ ఓంకార క్షేత్రము గిరి మీద పార్వతీ పరమేశ్వరుల రూపాలను, శివలింగంనందీశ్వరుల రూపాలకు విశేషమైన పూజలు నిర్వహించారు. నెల్లూరు రోడ్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి బైక్ ర్యాలీ దాదాపు200 పైగా బైకులతో హిందూ బంధువుల సమ్మేళన ర్యాలీ నాలుగు రోడ్ల కూడలి వరకు అనంతరం కడప రోడ్డు ద్వారా ఎన్జీవో కాలనీ నుండి ఓంకార క్షేత్రం వరకు ప్రదర్శన నిర్వహించారు.
అనంతగిరి క్షేత్ర ఆలయాల ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుండి శ్రీ కరి నృత్యాలయం కళ్యాణి బృందం భరతనాట్యం కూచిపూడి నాట్య ప్రదర్శనలు ముఖ్యంగా శివ కళ్యాణం ఘట్టం ప్రదర్శన భక్తులను



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



పూజల్లో పాల్గొన్న ప్రజలు

అలరించాయి. అనంతరం చిన్మయా మిషన్ అధ్యక్షులు స్వామి తురియానంద సరస్వతి ఆధ్యాత్మిక ప్రవచనం ఇచ్చారు. ఇందులో భాగంగా స్వామి వారు కార్తీక జ్యోతి ప్రాముఖ్యత సనాతన ధర్మం మానవ జీవన విధానం గురించి చక్కగా వివరించారు. తదనంతరం హిందూ బంధువుల కార్తీక వనభోజన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు, శ్రీ బద్దెన కళా పీఠం సభ్యులు, బద్వేల్ పట్టణంలోని అన్ని సామాజిక వర్గాల సంఘాల సభ్యులు, రామకృష్ణ సేవా సమితి సభ్యులు, పట్టణంలోని ప్రముఖులందరూ పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా బద్వేలు పట్టణము మరియు పరిసర ప్రాంతాల్లోని హిందూ బంధువులందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినందుకు శ్రీ ఓంకార క్షేత్ర అభివృద్ధికమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## మొక్కజొన్న సాగులో వినియోగానికి ఆర్‌డిఎస్ కిట్లు

**ఎల్ఎన్ పేట, నవంబర్ 2:**
మండలంలోని లక్ష్మీ నర్సు పేట గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద శ్రీకాకుళం జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ పూజారి సత్యనారాయణ ఆదేశాలు మేరకు ఎంటి సూర్యనారాయణ ఆధ్వర్యంలో మొక్కజొన్న సాగు లో వినియోగానికి ఆర్ డిఎస్ 350 కిట్స్ తయారీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎం టి సూర్య నారాయణ మాట్లాడుతూ వరి





ఆర్‌డిఎస్ కిట్లు తయారు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది





ఆర్‌డిఎస్ కిట్లు తయారు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

కోతలు అనంతరం మొక్క జొన్న సాగు పై రైతులు ఎక్కువ ఆసక్తి చూపుతారని ఆయన తెలిపారు. ఇందుకోసం 11 రకాలు పంటల తో 5 కేజీలు పరిమాణం కలిగి తయారు చేసిన కిట్టు 540 రూపాయలకు రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో యూనిట్ ఇంచార్జి లలిత, ఐసిఆర్పీలు జ్యోతి, భవాని, పూజా, సంతోషి, పూర్ణా, పవన్, లక్ష్మణ బిఆర్పీ యజమానులు గాంధీ, మురళి రైతులు తదితరులు పాల్గొన్నారు.


## కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు

### వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి సాంబశివరావు ..

**ఎల్ఎన్ పేట నవంబర్ 2:**
మండలంలోని గొట్టిపల్లి గ్రామం లో వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి శిమ్మ సాంబశివరావు ఆధ్వర్యంలో ఆదివారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ప్రజలు నుండి సంతకాలు సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి శిమ్మ .సాంబశివరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు ద్వారా ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రయివేటు పరం చేయడం దారుణం మని, కూటమి తీసుకుంటున్న విధానాల పై ప్రజలకు అవగాహన కల్పించడం వైకాపా ధ్యేయం మని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.



కోటి సంతకాలు సేకరిస్తున్న వైకాపా నేతలు



బిగ్ స్క్రీన్ పై మహిళల వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను వీక్షిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## బిగ్ స్క్రీన్ పై మహిళల వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ వీక్షించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి, నవంబర్ 2:**
మహిళల వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను ఆదివారం శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి బిగ్ స్క్రీన్‌పై వీక్షించారు. తెలుగుదేశం పార్టీ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జేసీ కుటుంబ అభిమానులతో కలసి మధ్యాహ్నం 3 గంటలకు మునిసిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇండియా / సౌత్ ఆఫ్రికా మహిళల వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ వీక్షించేందుకు బిగ్ స్క్రీన్ ఏర్పాటు చేశారు. అభిమానులు, కార్యకర్తలు, కౌన్సిల్ సభ్యులతో కలసి ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి క్రికెట్ మ్యాచ్ ను వీక్షించారు.

## ప్రజా ఉద్యమంలా కోటి సంతకాల సేకరణ

### విజయవంతానికి అందరం కలసికట్టుగా కృషి చేద్దాం వైఎస్ఆర్సిపి అట్లూరు మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి..

**అట్లూరు, నవంబర్ 2:**
అట్లూరు మండలం వేమూలూరు గ్రామంలో ఆదివారం కోటిసంతకాల సేకరణ కార్యక్రమాన్ని అట్లూరు వైస్సార్సీపీ పార్టీ మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్ రెడ్డి సంతకం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వైద్య వ్యవస్థను ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లనివ్వకూడదు ప్రజా వైద్యాన్ని బలహీనపరచడం, ప్రైవేట్ కాపిటలిస్టుల చేతుల్లోకి నెట్టడం చంద్రబాబు లక్ష్యమని వ్యాఖ్యానించారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా గత ప్రభుత్వంలో అప్పటి సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలకు అనుమతులు తీసుకువచ్చారని గుర్తు చేశారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయడమే లక్ష్యంగా వైద్య కళాశాల నిర్మాణాలు చేపడితే వాటిని కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని చూడడం సిగ్గుచేటన్నారు. వైద్య విద్య అభ్యసించాలనుకునే విద్యార్థుల కోసం చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముడమాల మహేశ్వర్ రెడ్డి, మాచనూరు రమణారెడ్డి, చింతకుంట కృష్ణారెడ్డి,రాజబోలు సాయికుమార్ రెడ్డి, రాజంరెడ్డి,వెంకటరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కోటి సంతకాలు సేకరిస్తున్న వైకాపా నేతలు

## కంపచెట్లతో నిండిన కేసీ కెనాల్ రహదారి

### ఇబ్బందులు పడుతున్న ఆయకట్టు రైతులు

**దువ్వూరు, నవంబర్ 2:**
దువ్వూరు కేసీ కెనాల్ నుండి ఇడమడక గ్రామం వరకు వరకు, అలాగే దువ్వూరు నుండి చింతకుంట గ్రామ సమీపంలోని పిచ్చి పార్టీ కమాండ్ల వరకు కేసీ కెనాల్ రహదారి కి ఇరువైపులా కంపచెట్లతో రహదారి కనపడకుండా నిండుక పోయిందని కేసీ కెనాల్ కింద ఆయకట్టు రైతులు అధికారులకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ రహదారి గుండ వెళ్లడానికి ఆయకట్టు రైతులకు చాలా ఇబ్బందిగా ఉన్నది కనుక అధికారులు స్పందించి కేసీ కెనాల్ రహదారి వెంట ఉండే కంపచెట్లను తొలగించాలని పలు గ్రామాల రైతులు కోరుచున్నారు. కేసీ కెనాల్ కింద పంటలు నూర్పిళ్ళు జరుగుతే పంటను ఇంటికి చేర్చుకోవాలంటే చాలా ఇబ్బందులు పడతామని ముందుగానే రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించాలని రైతన్నలు అధికారులకు తెలియజేస్తున్నారు.



కంపచెట్లతో నిండిన కేసీ కెనాల్ రహదారి



## నగరంలో మహిళా క్రికెట్ వరల్డ్ కప్ సందడి

### ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు

**అనంతపురం రూరల్, నవంబర్ 2:**
ముంబై వేదిక జరుగుతున్న మహిళా క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ నేపథ్యంలో అనంతపురం నగరంలో సందడి వాతావరణం నెలకొంది. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో నగరంలో మూడు చోట్ల ప్రత్యేకంగా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. నగరవాసులు వీక్షించే విధంగా ఈ స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా టవర్ క్లాక్, మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన స్క్రీన్ ల వద్ద క్రికెట్ మ్యాచ్ ను వీక్షించారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, మహిళా నేతలు, ఇతర నాయకులు ఎమ్మెల్యే తో కలిసి క్రికెట్ మ్యాచ్ ను వీక్షించారు. మహిళా క్రికెటర్లు బ్యాటింగ్ చేస్తున్న సమయంలో యువతతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ఎంతో హుషారుగా కనిపించారు. జాతీయ జెండాలు పట్టుకుని మహిళా క్రికెట్ జట్టుకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ తమ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, మంత్రి నారా లోకేష్ గారు మహిళలకు ఏ రంగంలో అవకాశం వచ్చినా వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్నారన్నారు. మహిళలు క్రీడారంగంలో కూడా రాణించాలన్నదే మంత్రి నారా లోకేష్ గారి ఉద్దేశం అన్నారు. అందుకే ఆయన స్వయంగా ముంబైకి వెళ్లి కుటుంబ సమేతంగా మ్యాచ్ ను వీక్షిస్తున్నారన్నారు. మహిళా జట్టు వరల్డ్ కప్ సాధిస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆశాభవం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ మహిళా జట్టు వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కు చేరుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ మ్యాచ్ ను అన్నిచోట్ల ప్రజలు వీక్షించే విధంగా స్క్రీన్ లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ ప్రభుత్వం మహిళా పక్షపాతిగా ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.



## కాశీబుగ్గలో తొక్కిసలాట దురదృష్టకరం

### డీసీసీబీ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి..

**బద్వేల్, నవంబర్ 2:**
శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట దురదృష్టకరమని, దేవుడి దర్శనం కోసం వచ్చిన భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర బాధాకరమని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం బద్వేల్ ఎన్జీవో కాలనీ మంచూరు నూతన నివాసంలో ఆయన మాట్లాడారు. సంఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించి క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి పంపించడంతో పాటు క్యూలైన్లను వెంటనే క్రమబద్ధీకరించి ఎటువంటి ఆటంకాలు లేకుండా భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సంఘటనా స్థలానికి రెస్క్యూ సిబ్బంది, ఎన్టీఆర్ ఎఫ్, మంత్రులు వెళ్లి ప్రదేశానికి చూడడం జరిగిందన్నారు. సహాయక చర్యలు చేపట్టారని, ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి



తెలియజేస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. 2వేల మంది సామర్థ్యం గల ఈ గుడికి ఏకాదశిని పురస్కరించుకుని 25 వేల మందికి పైగా భక్తులు భారీ సంఖ్యలో ఆలయా నికి వచ్చారని, అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయడం కానీ.. ప్రభుత్వానికి సమాచారం ఇవ్వడం కానీ ఆలయ సిబ్బంది చేయలేదన్నారు. భారీగా భక్తులు తరలిరావడంతో, వీరిని నియంత్రించడానికి తగిన సిబ్బంది, సేవకులు లేకపోవడంతో తొక్కిసలాట జరిగిందని, వేల మంది భక్తులు రావడం, మొదటి అంతస్తులో గుడి ఉండటం, ఇరుకు ద్వారం గుండా ప్రవేశం కూడా ప్రమాదానికి కారణమని మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.




# ఓటీటీలో నెగిటివ్ టాక్



థియేటర్ లో హిట్ అయిన సినిమాలు ఓటీటీలో హిట్ అవ్వాలని రూల్ లేదు అంటే నిజమే అని చెప్పొచ్చు. ఇండస్ట్రీ హిట్ గా థియేటర్ లో వందల కోట్లు రాబట్టిన సినిమా అయినా సరే ఓటీటీకి వచ్చాకా కొందరికి నచ్చడం లేదు. దీంతో థియేటర్ లో హిట్ టాక్ అందుకున్న సినిమాలు.. ఓటీటీలో నెగిటివ్ టాక్ అందుకుంటున్నాయి.రిషబ్ డెడికేషన్, టేకింగ్ వేరే లెవెల్. ఇక రుక్మిణి వసంత్ యాక్టింగ్ కు ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. దాదాపు 600 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ కు వచ్చేసింది. ఓటీటీలోకి వచ్చినా కూడా ఇంకా థియేటర్ లో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతుంది. ఇక ఓటీటీలో చూసిన ప్రేక్షకులు కాంతార చాప్టర్ 1 పై పెదవి విరుస్తున్నారు. ఏముంది ఈ సినిమాలో.. ఎందుకు అంత హైప్ ఇచ్చారు. దీనికన్నా కాంతారనే బావుంది. సోది కామెడీ తప్ప ఏం లేదు. సినిమా మొత్తం చివరి 40 నిమిషాలు మాత్రమే.. అది చూస్తే చాలు అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇంకొందరు.. రిషబ్ డైరెక్షన్ బావుంది.. సినిమాలో మాత్రం ఏమి లేదు అని చెప్పుకొస్తున్నారు. థియేటర్ లో ఆ రేంజ్ హిట్ చేసి.. ఇప్పుడు ఏం లెదు అంటారేంట్రా అంటూ పలువురు కామెంట్స్ చేస్తున్నారు.

# రాజమౌళి పబ్లిసిటీ స్ట్రాటజీనే వేరు



ఆయన ఏం చేసిన అందులో కొత్తదనం ఉంటుంది. మహేశ్‌బాబు, రాజమౌళి.. ఇద్దరూ వరుస ట్వీట్‌లతో శనివారం సోషల్ మీడియాను షేక్ చేశారు. 'నవంబర్ నెలలో సినిమాకు సంబంధించిన అప్‌డేట్ ఇస్తానన్నారు.. ఎప్పుడూ' అంటూ మహేశ్‌రాజమౌళిని ప్రశ్నించారు. తాజా సమాచారం ప్రకారం రాజమౌళి ఈ సినిమా కోసం భారీ ఈవెంట్ ప్లాన్ చేశారు. సినిమా టైటిల్ గ్లింప్స్‌ను జియో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ అయ్యేలా ప్లాన్ చేశారు. గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్‌ను నవంబర్ 15 సాయంత్రం ఆరు గంటల నుంచి రామోజీ ఫిలిం సిటీలో ప్లాన్ చేశారు రాజమౌళి. దీనికి సంబందించిన ప్రొమోను ఉమెన్స్ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ప్రదర్శిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ బాబుతోపాటు ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్‌తోపాటు మరికొందరు స్టార్స్ పాల్గొంటారని తెలిసింది.మహేశ్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే నాలుగు షెడ్యూల్లు పూర్తయింది. ఒరిస్సా, కెన్యా వంటి ప్రదేశాల్లో ఈ చిత్రం షూటింగ్ జరుపుకుంది. నైరోబి, టాంజానియాల్లో కొత్త షెడ్యూల్ కోసం ప్లాన్ చేస్తున్నారు. శ్రీ దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం 2027 ప్రారంభంలో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు.

# వద్దనుకోవడం మంచిదే



ఇండస్ట్రీలో నట వారసుడిగా కెరీర్ ను ప్రారంభించి వారికంటూ సొంత గుర్తింపును తెచ్చుకోవడం ప్రతి హీరోకు చాలా ఒత్తిడితో కూడుకున్న పని. తండ్రి పెద్ద స్టార్ హీరో.. కొడుకు ఏ రేంజ్ లో ఉంటాడో అని మొదటి నుంచి అభిమానులు అంచనాలను పెట్టుకుంటూ ఉంటారు. ఇక మొదటి సినిమా నుంచి తన సొంత ఐడెంటిటీ పొందే వరకు ఏ చిన్న తప్పు జరిగినా.. అంతా తండ్రినే ట్రోల్ చేస్తారు. అలా తండ్రి పేరు చెడగొట్టకుండా సొంత కాళ్ల మీద నిలబడడం చాలా కష్టంతో కూడుకున్న పని. అంత కష్టతరమైన పనిని కూడా పట్టుదలతో సాధ్యం చేసుకున్నాడు రామ్ చరణ్మెగాస్టార్ చిరంజీవి నట వారసుడిగా చిరుత సినిమాతో అడుగుపెట్టి.. మెగా పవర్ స్టార్ అనే ట్యాగ్ తో ఎదిగి.. ఆర్ఆర్ఆర్ సినిమాతో గ్లోబల్ స్టార్ గా గుర్తింపు తెచ్చుకున్నాడు. అదే ఇప్పుడు కొంప ముంచింది. ట్యాగ్స్ పెరిగే కొద్దీ.. అభిమానులలో అంచనాలు ఇంకా పెరుగుతాయి. ఆ అంచనాలను రీచ్ అవ్వలేని రోజు.. ట్రోల్స్ ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుంది. చరణ్ కూడా ప్రస్తుతం అదే స్థితిలో ఉన్నాడా అంటే నిజమే అంటున్నాయి ఇండస్ట్రీ వర్గాలు.

ఆర్ఆర్ఆర్ తర్వాత చరణ్.. గ్లోబల్ స్టార్ గా మారాడు. గేమ్ ఛేంజర్ సినిమాకు కూడా చరణ్ పేరుకు ముందు గ్లోబల్ స్టార్ ట్యాగ్ నే వాడారు. ఆ సినిమాపై అందరు ఎన్ని అంచనాలు పెట్టుకున్నారో అందరికీ తెల్సిందే. కానీ, చరణ్ ఆ అంచనాలను అందుకోలేకపోయాడు. దీంతో విమర్శలు పాలయ్యాడు. రీచ్ కోసం పెట్టుకున్న బిరుదు ట్రోల్స్ ను మరింత ఎక్కువ చేసింది. అది చరణ్ ఫ్యాన్స్ ను బాగా ఇబ్బంది పెట్టింది. కొత్తది అవసరం లేదు.. పాత బిరుదును మెయింటైన్ చేస్తే చాలు అని సలహాలు ఇచ్చారు.ఇక అభిమానుల సలహాలను చాలా సీరియస్ గా తీసుకున్న చరణ్.. పెద్ది సినిమాకు తన పాత ట్యాగ్ తోనే దర్శనమిచ్చాడు. తండ్రి బిరుదులోని మెగా.. బాబాయ్ బిరుదులోని పవర్ ను కలిపి మెగా పవర్ స్టార్ గా చరణ్ కొనసాగుతూ వచ్చాడు. ఇప్పుడు కూడా అదే కంటిన్యూ చేయాలనీ నిర్ణయం తీసుకున్నాడు. నిజం చెప్పాలంటే ఇలాంటి ట్యాగ్స్ హీరోలు వద్దు అనుకోవడం ఎంతో ఉత్తమం. కొంతవరకు చరణ్ కు ఇది పాజిటివిటిని తీసుకొస్తుంది అని చెప్పొచ్చు. ఏదిఏమైనా గ్లోబల్ రీచ్ వచ్చినప్పుడు ఇలాంటి ట్యాగ్స్ బావుంటాయి కానీ, ఇప్పుడు అవసరం లేదు అని కొందరు కామెంట్స్ పెడుతున్నారు.

# ఇండియన్ ఐడల్ సీజన్ 4 గ్రాండ్ ఫినాలే విన్నర్ బృంద




తెలుగులో అతి పెద్ద సింగింగ్ షో ఆహా ఓటీటీ తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 సక్సెస్ ఫుల్ గ్రాండ్ ఫినాలే ముగిసింది. దీనికి మాస్ మహారాజా రవితేజ స్పెషల్ గెస్ట్ గా హాజరవడం విశేషం. ఎనర్జీ, ఎమోషన్, ఎంటర్ టైన్ మెంట్ తో సాగిన ఈ గ్రాండ్ ఫినాలేలో సింగర్ బృంద విజేతగా నిలిచింది. పవన్ కల్యాణ్ రన్నరప్ గా నిలిచారు. జడ్జిలుగా వ్యవహరిస్తున్న మ్యూజిక్ డైరెక్టర్ తమన్, గాయకులు కార్తీక్ , గీతా మాధురి తెలుగు ఇండియన్ ఐడల్' షో సీజన్ 4 గ్రాండ్ ఫినాలే విన్నర్ ట్రోఫీని బృందాకు అందజేశారు.తెలుగు ఇండియన్ ఐడల్' షో సీజన్ 4 గ్రాండ్ ఫినాలే విన్నర్ గా నిలిచిన బృంద తన నెక్ట్ మూవీలో పాట పాడుతుందని ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ తమన్ అనౌన్స్ చేశారు. 'సింగర్ గా బృంద కెరీర్ ఆరంభంలోనే ఇదొక బిగ్ స్టెప్ కానుంది. తెలుగు మ్యూజిక్ టాలెంట్ కు గుర్తింపు తీసుకురావడంలో తెలుగు ఇండియన్ ఐడల్' షో గొప్ప కృషి చేస్తోంది. గత నాలుగు సీజన్స్ గా ఎంతోమంది యంగ్ అండ్ టాలెంటెడ్ సింగర్స్ ను ఈ షో ప్రపంచానికి పరిచయం చేసింది' అని థమన్ అన్నారు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.